18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి



## పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ డివై చంద్రచూడ్ శనివారం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. సతీసమేతంగా ఆలయం వద్దకు వచ్చిన జస్టిస్ డాక్టర్ డివై చంద్రచూడ్‌కు టీటీడీ ఈఓ శ్యామలరావు స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు బాబు స్వామి, మణికంఠ స్వామి, శ్రీనివాస ఆచార్యులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం చీఫ్ జస్టిస్ దంపతులకు వేదపండితులు వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో జేఈఓ వీరబ్రహ్మం, డిప్యూటీఈఓ గోవిందరాజన్, ఇతర అధికారులు పాల్గొన్నారు



## మొగిలి ఘాట్ వద్ద ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి

### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:**

మొగిలి ఘాట్ నందు ప్రమాదాల నివారణకు చేపట్టే చర్యలను వచ్చే వారంలోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ జాతీయ రహదారులు మరియు రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ మొగిలి ఘాట్‌లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన ముందస్తు చర్యలపై జాతీయ రహదారులు, రవాణా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చేపట్టే పనులను వారం లోపు పూర్తి చేయాలన్నారు. మొగిలి ఘాట్ వద్ద చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేసి ఒక అంబులెన్స్, క్రేన్‌ను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ ప్రాంతం డేంజర్ జోన్ గా వాహనదారులకు తెలిసేందుకు 200 మీటర్లకు ఒకచోట వివిధ బాషలలో హోర్డింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దీంతో పాటు పెట్రోలింగ్ వెహికల్‌ను అందుబాటులో ఉంచాలని పటిష్టంగా బ్యారికేడింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు. దీనితో పాటు సైన్ బోర్డుల ఏర్పాటు ముఖ్యమన్నారు. ధర్మ ప్లాస్టిక్, డ్రమ్స్ స్టిక్కర్స్, బీటీరంబ్లిక్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే రెస్పాండ్ అయ్యేలా జాతీయరహదారుల పక్కన అంబులెన్స్ అందుబాటులో ఉండాలన్నారు. అతివేగం నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్పోర్ట్ అధికారులను ఆదేశించారు. ప్రధానంగా మొగిలిఘాట్ నందు తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని స్పష్టంగా తెలిసేలా ప్రాణం యొక్క విలువ తెలిసేలా, అతివేగం అనర్థమనే విషయాలపై మరింత స్పష్టమైన అవగాహన కలిగించేలా హోర్డింగ్‌లు ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందన్నారు. చేపడుతున్న ముందస్తు పనులను వచ్చే వారంలోపు పూర్తి చేయాలని ఎన్‌హెచ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్‌హెచ్ పీడీ వెంకటేశ్వర్లు, డిటిసి నిరంజన్ రెడ్డి, పీఆర్ ఎస్‌ఈ శంకరనారాయణ ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో పాల్గొన్న సిట్ అధికారులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని సిట్ అధికారులు దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం వైకుంఠం క్యూ కాంప్లెక్స్ గుండా సిట్ చీఫ్ సర్వశ్రేష్ట్ త్రిపాఠి కమిటీ సభ్యులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడేందుకు సిట్ చీఫ్ సర్వశ్రేష్ట్ త్రిపాఠి నిరాకరించారు. దర్శనం అనంతరం నేరుగా తిరుపతిలోని పోలీస్ అతిథి గృహంలో సిట్ బృందం సమావేశం అయ్యారు. నెయ్యి కల్తీపై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టనున్నారు. ఇప్పటి వరకు జరిగిన విచారణ, టెస్టింగ్ రిపోర్టర్‌పై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టనున్నారు.



## ప్రక్షాళన అంటే బదిలీ చేయడమా..?

### రెవెన్యూ శాఖలో ఉద్యోగ ధర్మం మరిచి కాసులు దండుకున్న అధికారులు

### ఆలయంలో ఇద్దరు అధికారులు బదిలీ



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** వైసీపీ పాలనలో శ్రీకాళహస్తి ఆలయం, రెవెన్యూశాఖ భ్రష్టు పట్టడం జరిగింది. రెవెన్యూ శాఖలో సుమారు పదులసంఖ్యలో అధికారులు శఠగోపం పెట్టి నియోజకవర్గలో కోట్లాది రూపాయలు దండుకున్నారు. రాజకీయనాయకులకు కబ్జాలు నేర్పించారు. తప్పుడు పద్ధతుల ద్వారా డాక్యుమెంట్లుసృష్టించి వ్యాపారం మొదలు పెట్టారు. అనేక విధాలుగా అవినీతి అక్రమాలకు నిలయంగా మారింది. దేవస్థానంలో దళారులు రాజ్యమేలారు. ఎన్నికలు తర్వాత మేము అధికారంలోకి వస్తాం. విచారణ చేయిస్తాం. బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ముఖ్యంగా ఇంజనీరింగ్ విభాగంలో కోట్ల రూపాయల అవినీతి జరిగింది. ఏ ఒక్కరినీ వదిలిపెట్టం అంటూ టీడీపీ నాయకులు ఎన్నికలకు ముందు ప్రగల్భాలు పలికారు. వాగ్దానాలు చేశారు. అయితే అధికారంలోకి రావడంతో అవేవీ గుర్తుకు రానట్లుంది. వందరోజుల్లో దాటినా అవినీతి అక్రమాలు ఊసెత్తలేదు. ప్రాథమిక విచారణ కూడా జరగలేదు. ఎవరిపై ఎటువంటి చర్యలు లేవు. ఆలయంలో ముఖ్యమైన ఇద్దరు అధికారులు బదిలీ అయ్యారు. ఒకరు ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారి, మరొకరు ఆలయ పరిపాలన అధికారి. టెండర్లు లేకుండా, కొటేషన్లు లేకుండా. అంచనాలు లేకుండా ఇష్టం వచ్చిన

మిగతా 2లో



## ఘనంగా కుప్పం నియోజకవర్గ ఎస్‌జిఎస్ పోటీలు

**కుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాల అనుగుణంగా, నియోజకవర్గ స్థాయి క్రీడాకారులు జిల్లా స్థాయిలో కూడా రాణించి జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదగాలని కుప్పం షటిల్ బాడ్మింటన్ అధక్ష్యులు డాక్టర్ మహేష్ కోరారు. శనివారం కుప్పం స్టేడియంలో జరిగిన వాలీబాల్, కబడ్డీ, ఖోఖో స్కూల్ గేమ్స్ నియోజకవర్గం జట్టు ఎంపిక పోటీలకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ మహేష్ మాట్లాడుతూ ముందుగా కడ ప్రాజెక్ట్ డైరక్టర్ వికాస్ మర్మత్ సహాయ సహకారాలను కొనియాడుతూ, ఇక్కడ ఎంపికైన కుప్పం క్రీడాకారులు త్వరలో జరగబోయే అంతర్ నియోజకవర్గ పోటీలలో సత్తాచాటి జిల్లా జట్టుకు ఎంపీ కావాలని ఆకాంక్షించారు. పట్టుదలతో ప్రాక్టీస్ చేస్తే సాధ్యం కానిది ఏదీ లేదు అని మాజీ స్కూల్ గేమ్స్ కార్యదర్శి రామా అన్నారు. చదువు క్రీడలు రెండు అవసరమే అని మిట్టపల్లి ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ చెప్పారు. ఈ పోటీలకు దాదాపు 500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా ఇటీవల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన శేఖర్, కేశవులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేశవులు నిర్వాహకులు శేఖర్, నోడల్ పీడీ, బీసీసీఐ ప్యానెల్ అంపైర్ నితిన్, నియోజకవర్గ వ్యాయమ ఉపాధ్యాయులు లోకేష్, మని, వేణు, రమాదేవి, సునీత, చాముండేశ్వరి, హేమలత, స్వాతి, పీఈటీలు పాల్గొన్నారు.





## ఘనంగా పులివర్తి సుధా రెడ్డి జన్మదిన వేడుకలు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తెలుగు మహిళ శక్తి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అని రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి అన్నారు. శనివారం జన్మదిన వేడుకలను రామచంద్రపురం మండల కూడలిలో టిడిపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి ప్రజలకు మంచి పెట్టారు. ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులను అందరిని సమన్వయం చేసి పార్టీని ముందుకు తీసుకోవడంతో పులివర్తి సుధా రెడ్డి చేసిన కృషి అమోఘం అన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ చౌదరి, నరసింహారెడ్డి, ధనంజయలు రెడ్డి, కోర హరి ప్రసాద్ నాయుడు, సురేంద్ర నాయుడు, మధుసూదన్ రెడ్డి, జీవరత్నం యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, వసంత నాయుడు, గిరిధర్ రెడ్డి, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే చొరవతో తీరిన నీటి సమస్య

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆదేశాల మేరకు చిత్తూరు నగరంలోని స్థానిక 45వ డివిజన్‌లో నగర పాలకసంస్థ ఆధ్వర్యంలో తాగునీటి సరఫరా కోసం బోరును వేశారు. 45వడివిజన్ మాజీ కార్పొరేటర్ సీఎం విజయ మాట్లాడుతూ గత ఐదేళ్లలో వార్డు ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతూ అష్ట కష్టాలు ఎదుర్కొన్నారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ వార్డు బాటలో పర్యటించినప్పుడు ప్రజలు ఎమ్మెల్యేకు తాగునీటి కోసం విన్నవించగా స్పందించిన ఎమ్మెల్యే నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బోరును మంజూరు చేశారన్నారు. 180 అడుగుల్లో నీళ్లు రావడం సంతోషంగా ఉందన్నారు. సంతపేట సమీప ప్రజలకు కూడా నీరు అందించడానికి కృషి చేస్తామన్నారు.



## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని, గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని మండల విద్యాశాఖ అధికారి-2 చంద్రశేఖర్ అన్నారు. శనివారం ఓజిలి మండలంలోని పెద్దపరియ గ్రామంలోని పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గోవిందసుధా ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి-2 చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి , ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. వందరోజుల పాలనలో ప్రభుత్వం ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇది మన ప్రభుత్వం.మంచి ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు ఖచ్చితంగా పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి-2 చంద్రశేఖర్ సర్పంచ్. గోవింద సుధా, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుమ, మాజీ సర్పంచ్ కొండూరు సుబ్రమణ్యం రాజు, నాయకులు గోవింద్ పోలయ్య, సుబ్బరాయులు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ ప్రసన్న, అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



## ప్రక్షాళన అంటే బదిలీ చేయడమా..?

(మొదటిపేజీ తరువాయి)

విధంగా పనులు జరిగాయి. ఎక్కువ పనులు ఒకే కాంట్రాక్టర్ ద్వారా చేయించారు. నిబంధనలకు విరుద్ధంగా సిమెంట్ రాళ్ల నిర్మాణాలు కూడా జరిగాయి. ఎవరెన్ని అభ్యంతరాలు చెప్పినా పనులు ఆపలేదు. జ్ఞాన ప్రసూనాంబ సదన్‌లో శాశ్వతంగా ఒక గదిలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. అనాటి నాయకులకు బాగా సాయం చేశారు. అదేవిధంగా మరో అధికారి కలెక్షన్ కింగ్‌గా వ్యవహరించారు. ఆలయంలో అయ్యవార్ల వద్ద వసూలు చేయడంలో ఆయన దిట్ట. జరిగిన వసూళ్లలో నాయకులకు వాటాలు ఇవ్వడంలో ఆరితేరిన వ్యక్తి. గత పాలక మండలి సభ్యుడి చేత బండ బూతులు తిట్టించుకుని. చెంప దెబ్బలు తిన్న ఘనుడు. కొత్త ప్రభుత్వం వచ్చి వంద రోజులు దాటినా ఎవరిపైనా ఎటువంటి విచారణలు జరగలేదు. నామమాత్రపు చర్యలు తీసుకోలేదు. ప్రక్షాళన అనేది కేవలం మాటలకే పరిమితం అయింది. అవినీతిఅధికారులపై చర్యలు తీసుకుంటే ఇతరులు జాగ్రత్త పడతారు. మరోసారి అటువంటి అవకతవకలకు అవకాశం ఉండదు. కోట్ల రూపాయలు అవినీతి అక్రమాలు జరిగాయని స్వయంగా టిడిపి నాయకులు ఆరోపించారు. అయినా అధికారులు బదిలీపై వెళతారని తెలిసినా పట్టించుకోలేదు. రెవెన్యూ శాఖ శ్రీకాళహస్తి నియోజకవర్గం గత పరిపాలనలో రెవెన్యూ శాఖది ప్రత్యేక పాత్ర రేణిగుంట నుండి తొట్టంబేడు వరకు అక్రమాలు. దందాలు. కబ్జాలు రాజకీయ నాయకులు నేర్పించిన రెవెన్యూ అధికారులు ఉన్నారు. ఒక్కరు మీద కూడా ఎటువంటి చర్య తీసుకోలేదు. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్‌లో 300 కరెంటు మీటర్లకు సర్టిఫికెట్లు ఇచ్చి లక్షలరూపాయలు దండుకున్నారు. దొంగ పట్టాలు ఇచ్చి లక్ష రూపాయలు దండుకుంటుంటే రెవిన్యూ అధికారులు ప్రేక్షక పాత్ర పోషించారు. ఇచ్చింది తీసుకొని మౌనవహించారు. ఈ విధంగా పెద్ది మండలంలో ఒక చరిత్ర ఒక కథ ఉంది. శ్రీకాళహస్తి పట్టణం తాసిల్దార్ కార్యాలయంలో ముగ్గురు అధికారులు గత పరిపాలనలో లక్షల రూపాయలు చంపాదించారు. ఒక్కరు మీద కూడా యాక్షన్ లేదు. పనిష్మెంట్ లేదు. విచారణ లేదు రెవెన్యూ శాఖను సర్వ నాశనం చేసి అబాసపాలు చేశారు. ఇప్పటికైనా రాజీవ్ నగర్. రేణిగుంట. ఏర్పేడు. తొట్టంబేడు మండలాలలో పనిచేసి ఉద్యోగ ధర్మం మనిషి కాసులు దండుకున్న బదిలీ అయిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. స్థానిక శాసన సభ్యులు తక్షణం స్పందించి బదిలీపై వెళ్లిన రెవిన్యూ వ్యవస్థకు మచ్చ తెచ్చిన రెవెన్యూ అధికారులుపై సమగ్ర విచారణ జరపాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.




## కట్నం పేరుతో హింసించిన నా భర్తపై చర్యలు తీసుకోండి

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఏనుమలై రెడ్డి, ఉష అనే నేను ప్రేమించి పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నామని, తమకు 10వ తరగతి చదివే ఆనంద్ కుమార్, 9వ తరగతి చదివే భరణి అనే ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారని ఆమె పేర్కొన్నారు. శనివారం తిరుపతి ప్రెస్క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధితురాలు ఉష మాట్లాడారు. ఏనుమలై రెడ్డి నిత్య పెళ్ళికొడుకలా డబ్బున్న అమ్మాయిల పట్ల మోజుతో రెండో వివాహం చేసుకోవాలని దుర్బుద్ధితో తనను ఇంటి నుంచి వెళ్లగొట్టారని తెలిపారు.గతంలో పోలీసులు నచ్చ చెప్పి పంపినా కూడా ఎలుమలై రెడ్డి అతని తల్లి కలిసి తనను రోజూ కొడుతూ హింసించే వారని, ప్రస్తుతం తనను తన పిల్లలను ఇంట్లో నుండి గెంటేశారని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. రాష్ట్ర హోంమంత్రికి జిల్లా ఎస్పీలకు కూడా ఫిర్యాదు చేశామని, అయితే అతనిపై ఎలాంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోకపోవడం బాధాకరమని ఆమె ఆవేదన చెందారు. తనలాగా ఇతరులు కూడా మోసపోకూడదని ఆమె తెలిపారు. ఏలుమలై రెడ్డి తిరుపతి జిల్లా ఎస్పీ కార్యాలయంలో పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడని తెలిపారు. విడాకులు ఇవ్వకపోతే తనను చంపుతానని తన భర్త బెదిరిస్తున్నాడని, కావున తనకు న్యాయం చేయాలని సంబంధిత శాఖ అధికారులను, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లను ఆమె వేడుకుంటున్నారు.



## నెలవలను కలసిన తెదేపా నేతలు

**పెళ్లకూర, మేజర్‌న్యూస్:**

సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ, మాజీఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంను పెళ్లకూరు మండలం కానూరు పంచాయతీ టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందిరా శనివారం ఏకాదశి పురస్కరించుకొని మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యంకు శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, వెంపల్లి వెంకటేశ్వర్లు, కొండూరు రాంమోహన్ రాజు, శేఖర్ రాజు, నెలవల ప్రసాద్ యాదవ్, ప్రసాద్ రాజు తదితరులు ఉన్నారు.



## గ్రామాల అభివృద్ధి చెందాలంటే సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

### తేదేపా సీనియర్ నేత ఈశ్వర్ రాజు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని గ్రామాలు బాగుంటే రాష్ట్రం బాగుంటుందని స్వర్ణాంధ్ర 2047 రాష్ట్ర అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఈశ్వర్ రాజు అన్నారు. ఓజిలి మండలంలోని ఆరిమేనుపాడు గ్రామంలో ఎంపీడీఓ రజనీకాంత్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ రజనీకాంత్, ఈఓపిఆర్డి మోహన్, పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఈశ్వర్ రాజు మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి 2047 నాటికి 100 సంవత్సరాలు పూర్తి కానున్న తరుణంలో ప్రపంచంలో భారతదేశం ఆర్థిక పురోగా వృదీలో సాధించే అగ్రగామి మూడు దేశాలలో భారతదేశం ఒకటిగా ఉండేటట్టు 2047 నాటికి భారతదేశంలో ఉన్నటువంటి అన్ని రాష్ట్రాల కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని అంశాల పట్ల రాష్ట్రంలో గ్రామసభలు నిర్వహించి అన్ని రంగాలలోనూ ఆర్థికాభివృద్ధికి కీలక రంగాలు అయినా జీవనప్రమాణాల పెంపు, సుస్థిర, పర్యావరణానుకూల వృద్ధి. భవిష్యత్తు నైపుణ్యాలు, ఉద్యోగావకాశాలు. పాలన మెరుగుపరచడం, మహిళా సాధికారత, రైతుల ఆకాంక్షలు, బలహీన వర్గాల ఆకాంక్షలు అభివృద్ధిని ప్రపంచానికి భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నిర్వహించాల్సిన పాత్ర ఉందని చెప్పడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రజనీకాంత్, ఈఓపిఆర్డి మోహన్, సర్పంచ్ పోలయ్య, ముప్పాళ్ళ అశోక్ రాజు, విష్ణువర్ధన్ రాజు, సునీల్ రాజు మన్మధరావు, అధికారులు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## లడ్డూ కల్తీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** తిరుమల లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యితోఅపవిత్రం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి ప్రపంచంలోనే అతి పవిత్రంగా తిరుపతి లడ్డు ప్రసాదాన్ని భక్తులు స్వీకరిస్తారు. అలాంటి లడ్డు ప్రసాదంతో పాటు శ్రీ వెంకటేశ్వర స్వామికి నైవేద్యాల సమర్పించే ప్రసాదాలలో సైతం నెయ్యిని వినియోగించడం మానవాహితీ అలాంటి వాటిలో ఆవు, పంది కొవ్వు తదితర జంతువుల అవశేషాలు ఉండడం భక్తుల మనోభావాలను దెబ్బ తీస్తుంది. తిరుమల పవిత్రతను కాపాడాలని సీఎం చంద్ర బాబు నాయుడు, జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి, పీఎం నరేంద్ర మోడీలు కల్తీ నెయ్యి సరఫరా చేసిన వైసీపీ నాయకులపై వెంటనే చర్యలు తీసుకుని వెంకన్న భక్తుల మనోభావాలను కాపాడాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు కడియాల మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా కన్వీనర్ ప్రవీణ్, శేఖర్ పాల్గొన్నారు.



## పరమహంస యోగానంద విద్యాలయానికి డైనమిక్ స్కూల్స్ 2024 అవార్డు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** పరమహంస యోగానంద విద్యాలయ 2024వ సంవత్సరానికి గాను డైనమిక్‌స్కూల్ అవార్డు పొందింది. ఈ అవార్డును విద్యాలయ ప్రిన్సిపాల్ ఆజాద్‌హుస్సేన్ స్వీకరించారు. ఎడ్యుకేషన్ న్యూస్ నెట్‌వర్క్ బెంగళూరు వారు, హైదరాబాదులోని ఒక ప్రైవేటు హోటల్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, ఒడిస్సా, బీహార్, గుజరాత్ లోని 200 పాఠశాలలకు ఈ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ ఇస్రో శాస్త్రవేత్తలు, లైవ్ ఫౌండేషన అధినేత డాక్టర్ గిరీష్‌కన్నన్ పాల్గొని బహుమతులు ప్రధానం చేశారు. అవార్డు పొందినందుకు గాను విద్యాలయ చైర్మన్ గోపాల్ జి అగర్వాల్ విద్యాలయ సిబ్బందిని అభినందించారు.



## స్విమ్స్‌లో బీఎస్సీ నర్సింగ్ కోర్సులకు కౌన్సెలింగ్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్శిటి, తిరుపతి నందు 2024-25వ విద్యాసంవత్సరానికిగానూ బీఎస్సీ(నర్సింగ్), బీపీటీ బీఎస్సీ (పారా మెడికల్) కోర్సుల నందు ప్రశేశం కొరకు 3వ వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు స్విమ్స్ రిజిస్ట్రార్ డాక్టర్ అపర్ణ ఆర్ బిట్లా తెలియచేస్తున్నారు. అక్టోబర్ 2వ తేదీ నుండి 3వ తేదీ వరకు స్విమ్స్ వెబ్‌సైట్ నందు పొందు పరచిన లింకు ద్వారా కోర్సుల ఎంపికను చేసుకోవలసినదిగా దరఖాస్తు చేసుకొన్న విద్యార్థులను కోరడమైనది. దరకాస్తు చేసుకొన్న విద్యార్థులకు మెసేజ్, ఈమైల్ ద్వారా సమాచారం ఇవ్వబడుతుంది. 3వ కౌన్సిలింగ్ యొక్క సీట్ల సంఖ్య, ఫీజు వివరములు, ఎంపిక విధానం, వెబ్ ఆప్షన్ లింక్, ఇతర వివరాల కొరకు స్విమ్స్ వెబ్సైట్. హైచ్‌టిటియస్/యెస్ విఐఎంఎస్ టిపిటి ఏపిఎన్‌ఐసి సందర్శించగలరు.

## బీజేపీ సభ్యత్వాలు వేగవంతం : కోలా ఆనంద్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ బిపి అగ్రహారం కూడళ్లలో జరుగుతున్న సభ్యత్వాలు నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కోలా ఆనంద్ పాల్గొన్నారు. యువ మోర్చా పట్టణ ప్రధాన కార్యదర్శి ఆర్.హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న సభ్యత్వ నమోదు ప్రక్రియలో పాల్గొన్నారు. కోలా ఆనంద్ మాట్లాడుతూ రాష్ట్రంలో సభ్యత్వం నమోదు 5వ స్తానంలో ఉన్న శ్రీకాళహస్తి నియోజకవర్గ అసెంబ్లీని మొదటిస్థానంలో నిలపాలని నేతలకు, కార్యకర్తలకు దిశానిర్ధేశం చేశారు. ప్రతి పోలింగ్ బూత్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఒక లక్ష్య సాధనతో పని చేయాలని పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ కో-కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర ఓబీసీమోర్చా సభ్యులు ఎస్వీ రమణ, పట్టణ యువమోర్చా ప్రధాన కార్యదర్శి హరీష్‌రెడ్డి, సజ్జల హరీష్, హరి, రవి, సాగర్, దినేష్, నానీలు పాల్గొన్నారు.




## ఎల్ఆర్ఎస్ భూమి 33 ఎకరాలు స్థలం సర్వే పూర్తి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు శాసన సభ్యులు యన్.అమర్నాథ్ రెడ్డి సూచనల మేరకు శనివారం జీడిమాకుల పల్లి, గంగవరం మండలం నందు గల శ్రీ వేంకటేశ్వర పశు వైద్య కళాశాలకు సంబంధించిన ఎల్ఆర్ఎస్ 33 ఎకరముల స్థలానికి సంబంధించి రెవెన్యూ సర్వే పూర్తి చేసి వ్యవసాయ మార్కెట్ కమిటీ, పలమనేరు వారికి సరిహద్దులను చూపుటకు డాక్టర్ సిహెచ్, శ్రీలత, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, ఎస్‌వివియు తిరుపతి వారు వారి సిబ్బంది. డాక్టర్ ఆర్.వేణు, ప్రొఫెసర్, ఎస్‌వివియు తిరుపతి డాక్టర్ జి.భారతి, సైంటిస్ట్, ఎస్ వి వి యు పలమనేరు, డాక్టర్ పి.అరుణ, సైంటిస్ట్, ఎస్‌వివియు పలమనేరు వారి ఆధ్వర్యంలో తదుపరి చర్యల నిమిత్తం రోవర్ సర్వే నిర్వర్థించడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా పలమనేరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ సి. రామచంద్ర నాయుడు, గంగవరం మండల సర్వేయర్ రవి కుమార్, సిబ్బంది, మార్కెటింగ్ శాఖ డి ఈ ఈ చిత్తూరు హరినారాయణ రెడ్డి, వారి సిబ్బంది. గౌస్ అహ్మద్, వి.సంజీవ కుమార్, కార్యదర్శి, వ్య.మా.క, పలమనేరు లోకేష్, భార్గవ్, వారి సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.



# రేబిస్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కుక్కల ఇతర పెంపుడు జంతువులు నుండి సక్రమించే రేబిస్ వ్యాధిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని ఈ వ్యాధి సోకకుండా పెంపుడు జంతువులకు రేబిస్ టీకాలను వేయించాలని డిఎంహెచ్వో ప్రభావతి దేవి సూచించారు. శనివారం రెబిస్‌వ్యాధి టీకాను కనుగొన్న లూయిస్ జయంతి సందర్భంగా స్థానిక దర్గా సర్కిల్‌లో రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ఈ సంవత్సరం యొక్క నినాదం రేబీస్ సరిహద్దులను బ్రద్దలు చేయడంపై అవగాహన కార్యక్రమాలు జరుపాలన్నారు. రేబిస్ అనే వ్యాధి జంతువుల నుంచి మనుషులకు వ్యాపిస్తుంది. ముఖ్యంగా కుక్కలు, కోతులు వివిధ రకాల పెంపుడు జంతువుల రేబిస్‌కు గురై కరవడం, నోటి సంఘ, గీకడం ద్వారా ఈ వ్యాధి వ్యాపిస్తుంది. ప్రతి ఒక్కరు పెంపుడు జంతువుల నుంచి జాగ్రత్త వహించాలని కోరడమైనది. రేబిస్ అనే వ్యాధి ప్రాణాంతకం. ఎవరికైనాపై లక్షణాలు జంతువుల ద్వారా తాకినట్లయితే వెంటనే వ్యాక్సిన్ తప్పనిసరిగా పూర్తి డోస్ వేసుకున్నట్లయితే ఎలాంటి భయం లేదు. ఈఏఆర్‌టి వ్యాక్సిన్ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా లభించును. 2023-24 సంవత్సరం నందు 10,541 కుక్క కాటు కేసులు నమోదయి అందరూ వ్యాక్సిన్ తీసుకోవడంతో ఎలాంటి మరణాలు సంభవించలేదు. కుక్క కరిచిన వెంటనే ఆ గాయాన్ని సబ్బుతో బాగా కడగాలి, ప్రవాహపు నీటి వద్ద ఆ గాయం నుంచి శుభ్రపరచాలి. కావున జంతువుల ద్వారా వ్యాపించి ఈ రేబిస్ వ్యాధి వ్యాక్సినేషన్‌తో మాత్రమే పూర్తిగా నయం చేసుకోవచ్చు. 'వ్యాక్సినేషన్ వేసుకుందాం రేబిస్‌ను పారద్రోలుదాం' అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించామన్నారు. అలాగే పెంపుడుజంతువులకు తప్పనిసరిగా ముందస్తు వాక్సినేషన్ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు కార్పొరేషన్ కమిషనర్ నరసింహ ప్రసాద్, జెడి వెటర్నరీ డా.ప్రభాకర్, ఎంహెచ్ఓ డా.అనిల్ కుమార్ నాయక్, ఐడిఎస్‌పి నోడల్ అధికారి డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ శిరీష, శ్రీవాణి పాల్గొన్నారు.




## పున్నయ్య కమిషన్ మేరకు ఎస్సీ, ఎస్టీ సమావేశాలు పునరుద్ధరించాలి



**పలమనేరు, మేజర్‌న్యూస్:** ఎస్సీ, ఎస్టీ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసుల మేరకు అన్ని మండలాల్లో తహసిల్దార్ అధ్యక్షతన విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు వహించాలని జాతీయ మానవహక్కులు, అవినీతి నిర్మూలణసంస్థ జిల్లా నాయకులు డివి మునిరత్నం, మణి, పార్థసారథి డిమాండ్ చేశారు. శనివారం గుర్రం సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గంగవరం, పలమనేర్ మండలాల తహసిల్దారులకు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ సమావేశాలు నిర్వహించాలని కోరుతూ వినతి పత్రాలు అందించారు. నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులు, కులవృక్ష, అంటరానితనం, కులాంతర వివాహాలు నిరాకరణ, సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు పటిష్టంగా అమలు పరచాలని గతంలో పోరాటాల ద్వారా సాధించుకున్న జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులను ప్రారంభ దశలో హడావుడి చేసిన అధికారులు కాలక్రమేనా వాటిని మరుగున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీల కోసం జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులను పూర్తిస్థాయిలో అమలు చేసుకోవడానికి మండలాల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ నాయకులు పార్టీలకతీ తంగా ముందుకు రావాలని లేని పక్షంలో ఎస్సీ ఎస్టీలకు ఉన్న చట్టాలు హక్కులు హరించిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, శివన్న, మనోహర్, ఆనంద, శ్రీనివాస్, రాజామణి, పాల్గొన్నారు.

## రక్తదానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** భగత్‌సింగ్ జయంతిని పురస్కరించుకొని శనివారం స్విమ్స్ బ్లడ్ బ్యాంకులో 20మంది దాతలు రక్త దానం చేశారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందించే రీతిలో యువత ఉండాలని, రోగులకు రక్తం అందించడం ద్వారా ప్రాణాలను కాపాడినట్లు ఉంటుందని దాతలు పేర్కొన్నారు రక్త దానం చేసిన వారిలో పట్టా మునిదీప్, నూతనప్రసాద్, శ్రీకాంత్, ఎల్‌కె. నాయుడు, లలిత్, సాయిరాం, నవీన్, మహమ్మద్ రఫీ, బాలాజీ ఉన్నారు.




## డిక్లరేషన్ ఇవ్వడానికి..నీకేంటి ఇబ్బంది?

### మాజీ సీఎం జగన్‌కు భాను ప్రకాష్ రెడ్డి సూటి ప్రశ్న

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** అన్య మతస్తుడైన నీవు.. శ్రీవారి దర్శనానికి వెళ్లేటప్పుడు టీటీడీ నిబంధనల ప్రకారం డిక్లరేషన్‌లో సంతకం పెట్టడానికి ఏంటి ఇబ్బంది అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జి.భానుప్రకాష్ రెడ్డి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైయస్.జగన్మోహన్‌రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఇతర మతాలకు సంబంధించిన వ్యక్తులు ఎవరైనా తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లేముందు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ నెంబర్ 17లో టీటీడీ 1937 యాక్ట్ నందు 18వ చాప్టర్లో పొందుపరచిన నియమ నిబంధనల ప్రకారం డిక్లరేషన్‌పై సంతకం పెట్టి వెళ్లాలని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయని చెప్పారు. దాని ప్రకారమే అటు టీటీడీ కావచ్చు, ఇటు బిజెపి, టిడిపి, జనసేన నేతలు కావచ్చు డిక్లరేషన్‌పై సంతకం పెట్టాకే స్వామివారి దర్శనానికి వెళ్లాలని తాము డిమాండ్ చేశామన్నారు. డిక్లరేషన్‌పై సంతకం పెట్టడానికి అహం అడ్డు వచ్చి జగన్ తన తిరుమల పర్యటన రద్దు చేసుకున్నాడని మండిపడ్డారు. గతంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ లాంటి పెద్దలు సైతం డిక్లరేషన్‌పై సంతకం పెట్టే స్వామివారి దర్శనానికి వెళ్లారని గుర్తు చేశారు. అలాంటప్పుడు వాళ్ళకంటే నువ్వేమీ గొప్పవాడు కాదని, కేవలం ఒక ఎమ్మెల్యే అయిన జగన్ మోహన్ రెడ్డి దేంట్లో ఎక్కువ అని ప్రశ్నించారు. ఆ అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అనుగ్రహం లేనందునే.. జగన్ తిరుమల రాలేకపోయారని ఎద్దేవా చేశారు. దానిని పక్కనపెట్టి విలేకరుల సమావేశంలో తనలాంటి వాడికే ఇంత అవమానం జరిగితే మరి దళితుల పరిస్థితి ఏంటని చెప్పడం అతని అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. ఈయన విషయంలో దళితుల ప్రస్తావన దేనికి వచ్చిందని నిలదీశారు. రాష్ట్రంలో చాలా ఆలయాల్లో దళితులకు ప్రవేశం లేదని జగన్ చెప్పడం అతని అవివేకమన్నారు. కులం వేరు మతం వేరు అనే విషయం జగన్ మరిచిపోయినట్లు ఉన్నారన్నారు. రెండుసార్లు టీటీడీ బోర్డు చైర్మన్‌గా, మూడుసార్లు బోర్డు సభ్యుడిగా పనిచేసిన తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి జగన్ ఎందుకు డిక్లరేషన్‌లో సంతకం పెట్టాలని ఎదురు దాడి చేయడం సంస్కారం కాదన్నారు.




గతంలో నువ్వు ముఖ్యమంత్రిగా ఉన్నావు కాబట్టి, సీఎం హోదాలో టీటీడీ అధికారులు ఎవరూ నిన్ను డిక్లరేషన్‌లో సంతకం పెట్టాలని చెప్పలేదు. కానీ ప్రస్తుతం ప్రతిపక్ష హోదా కూడా లేని కేవలం ఒక ఎమ్మెల్యే మాత్రమే అయిన నీవు తిరుమల ఎప్పుడొచ్చినా డిక్లరేషన్‌లో సంతకం పెట్టి తీరాల్సిందేనని స్పష్టం చేశారు. సమావేశంలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సామాజిక శ్రీనివాస్, కోలా ఆనంద్, నాయకులు పొనగంటి భాస్కర్, వరప్రసాద్, డాక్టర్ శ్రీహరి, పెను బాల చంద్రశేఖర్, జీవన్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

**- నగర కమీషనర్ పి.నరసింహ ప్రసాద్**

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** వర్షాలు నేపథ్యంలో నగర పాలక ప్రజారోగ్య విభాగం, ఇంజనీరింగ్ విభాగం అధికారులు అప్రమత్తంగా ఉండాలని, వర్షపు నీరు నిల్వచేరకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కమీషనర్ నగరం లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ఎమ్మెస్సార్ కూడలిలో డ్రైనేజీలను పరిశీలించారు. డ్రైనేజీలో వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని, వర్షాలు పడిన సమయంలో నీటి ప్రవాహానికి అడ్డం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మామిడికాయల మార్కెట్ యార్డ్ వద్ద కల్వర్టర్ ను పరిశీలించారు. కల్వర్టర్ లో నీటి ప్రవాహానికి ఆటంకాలు లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి వ్యర్థాలు తొలగించాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు నేపథ్యంలో కాలువల్లో, లోతట్టు ప్రాంతాల వద్ద నీరు నిల్వచేరకుండా వేగంగా వెళ్లేలా కచ్చా కాలువలు తీయాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ పక్కాగా జరగాలన్నారు. కమిషనర్ వెంట అధికారులు, వార్డు కార్యదర్శులు ఉన్నారు.



## పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం : కమిషనర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** మన ఇంటితో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటేనే అందరూ ఆరోగ్యంగా జీవించగలమని నగర పాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం ఉదయం నగరపాలక సంస్థ కార్యాలయ పరిసరాలు, కార్యాలయం లోపల శుభ్రపరిచే కార్యక్రమాన్ని సిబ్బందితో కలిసి కమిషనర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ మన ఇల్లు ఒక్కటే శుభ్రం చేసుకుంటే చాలదని, పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉండగలమన్నారు. అందులో బాగానే శనివారం ఉదయం నగరపాలక సంస్థ పరిసరాలు, కార్యాలయం లోపల పరిశుభ్రత పనులు చేశామని అన్నారు. అక్టోబర్ 1న వినాయక సాగర్ లో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ 2న విజేతలకు నగదు బహుమతులు, సన్మాన కార్యక్రమాలు నిర్వహించనున్నామని అన్నారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచటం మున్సిపాలిటీ భాద్యత మాత్రమే కాదని, ప్రజలందరి బాధ్యత అన్నారు. చెత్తను కాలువలో పడేయడం, కుప్పలు కుప్పలుగా పడేయడం చేయరాదన్నారు. మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి తడి, పొడి చెత్త వేరువేరుగా ఇచ్చి నగర పరిశుభ్రతకు సహకరించాలన్నారు. అన్ని విభాగల సిబ్బంది తమ కార్యాలయాలను శుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మున్సిపల్ ఇంజనీర్ తులసి కుమార్, డి.ఈ.లు మహేష్, రాజు, లలిత, ఏసిపి బాలాజీ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ ఆఫీసర్ సేతుమాదవ్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సుమతి, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి దర్గా గంధోత్సవంలో ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం స్వర్ణముఖి హజ్రత్ జులేషా వాలి పీర్ దర్గాలో గత రెండు రోజులుగా నిర్వహింపబడుతున్న గందోత్సవం వేడుకల్లో ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్ శనివారం బాబాను దర్శించుకున్నారు. ముందుగా వారిని ఆలయ పీఠాధిపతులు. ఉరుసు కమిటీ సభ్యులు సాధర స్వాగతం పలికి బాబా దర్శనం ఏర్పాట్లు నిర్వహించారు.



దర్శనానంతరం గజల్ శ్రీనివాస్, వారి బృందంతో కలిసి వారి గాన మాధుర్యంతో హజ్రత్ జులేషా వాలి పీర్ బాబాను శృతిస్తూ పాట కచేరి నిర్వహించారు. ఈ కచేరి పలువురు భక్తులని ఆకర్షించింది. అనంతరం గజల్ శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి హజ్రత్ జులేషా వాలి పీర్ దర్గాలో కుల మతాలకు అతీతంగా నిర్వహించే గందోత్సవానికి తాను ప్రతి ఏటా శ్రీకాళహస్తికి వచ్చి బాబాను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటానని, బాబా కృప వల్ల తనకు మంచి జరుగుతుందన్నారు, ప్రతిఏటా ఈగందోత్సవానికి వచ్చినప్పుడు హజ్రత్ జులేషా వాలి పీర్ బాబాను స్మరించుకుంటూ బాబాను గుర్తు చేసుకుంటు ఇక్కడ తను పాట పాడడం తనకు మంచి అనుభూతినిస్తుందన్నారు. తనతో పాటు తన ఆత్మీయులు, సోదరులు, మిత్రులు అనేక పర్యాయాలు ఈ బాబాను దర్శించుకున్నామని తెలియజేశారు. మరో ఆరు నెలల్లో ఇక్కడ భక్తులకు కావలసిన పూర్తి సదుపాయాలు కల్పించి సుందరి కరమైన వాతావరణంలో బాబాను దర్శించుకునే విధంగా దర్గాను అభివృద్ధి చేపిస్తామన్నారు.



## తెలుగుదేశం పార్టీవి వికృత రాజకీయాలు

**- ఎమ్మెల్సీ మేరుగ**

**గూడూరు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయలేక ప్రజలను తప్పుదారి పట్టించేందుకు వికృత రాజకీయాలు చేస్తోందని ఎమ్మెల్సీ మేరుగ మురళీధర్ విమర్శించారు. శనివారం గూడూరులోని పవిత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. లడ్డూ ప్రసాదం పై తెలుగుదేశంతోపాటు కూటమి పార్టీలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని తప్పు చేసిన వారిని భగవంతుడు క్షమించడని మేరుగ వెల్లడించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాజకీయాలకు పవిత్రమైన భగవంతుడిని కూడా అధికార పార్టీ వాడుకుంటుందని అధికారంలోకి వచ్చి100 రోజులు అయినా ఎటువంటి అభివృద్ధి చేయక ప్రజల దృష్టి మార్చడానికి లడ్డు అంశాన్ని తీసుకువచ్చారని అన్నారు. వందరోజుల పండుగలో ప్రజలు టిడిపి నాయకులను ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నిస్తున్నారని తెలిపారు. కలియుగ దైవం ప్రసన్న వెంకటేశ్వర స్వామి లడ్డు వ్యవహారంలో తప్పు చేసిన వారిని శిక్షించాలని పూజలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని విజయ్ కుమార్,ధనుంజయరెడ్డి ,బొమ్మిడి శ్రీనివాసులు, మధుసూదన్ రెడ్డి, కోట మండల కన్వీనర్ సంపత్ కుమార్ రెడ్డి ,నియోజకవర్గ యువత అధ్యక్షులు సాయి ప్రసాద్ రెడ్డి, సునీల్ రెడ్డి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రికార్డులు తనిఖీ చేసిన అసిస్టెంట్ కలెక్టర్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వెదురుకుప్పం రెవెన్యూ కార్యాలయంలో శనివారం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ రికార్డులను తనిఖీ చేశారు. రైతుల భూములకు సంబంధించిన ముటేషన్, అడంగల్ లాంటి వాటిపై ఆరా తీశారు. రైతులకు సకాలంలో ముటేషన్ అయ్యే లా చూడాలని కోరారు. అనంతరం మాంబేడు సచివాలయం పరిధిలోని ఓ వివాదాస్పద భూములను తనిఖీ చేశారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంట తహసిల్దారు రమేష్ బాబు ఉన్నారు.





## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంప్రదాయం పాటించాలి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంప్రదాయ వస్త్రధారణలుపై ఈవో చంద్రశేఖర ఆజాద్ ప్రత్యేకంగా బోర్డును ఏర్పాటు చేశారు. నాలుగు రోజులు క్రితం బాధ్యతలు తీసుకున్న ఆయన ముందుగా శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయంలో పనిచేసే అన్ని రకాలు సిబ్బంది సంప్రదాయ వస్త్రధారణతో ఉండాలని నిబంధన పెట్టారు. సిబ్బంది అందరూ పాటిస్తున్నారు. అదేవిధంగా భక్తులు కూడా సంప్రదాయ వస్త్ర ధారణ పాటించి సహకరించాలని ఆయన బోర్డులను ఏర్పాటు చేశారు. ఆలయ దక్షిణ గోపురం వద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. దీనిపై సాంప్రదాయ వాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మూకాంబిక అమ్మవారి సేవలో ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** మూకాంబిక అమ్మవారి సేవలో చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్ మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కర్ణాటక రాష్ట్రం, తుళునాడు ప్రాంతం, ఉడిపి జిల్లా, బైందూరు తాలూకా లోని కొల్లూరులో గల మూకాంబిక అమ్మవారి దేవాలయంలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ దేవత మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ పూజా కార్యక్రమంలో గన్నవరం యార్లగడ్డ వెంకటరావు బాలకృష్ణ గురూజీ తదితరులు పాల్గొన్నారు.



## ఎయిడ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

**కోర్ ఎన్జీవో ప్రాజెక్టు మేనేజర్ సద్దాం**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఎయిడ్స్ రహిత సమాజానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని కోర్ ఎన్జీవో ప్రాజెక్టు మేనేజర్ సద్దాం తెలిపారు. శనివారం స్థానిక చిత్తూరు రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ నెట్టికంటయ్య, ఎస్సై ప్రసాద్ సహకారంతో కోర్ ఎన్జీవో ప్రోగ్రామ్ సంస్థ వారు హెచ్ఐవి పై పోలీసులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోర్ ఎన్జీవో ప్రాజెక్టు మేనేజర్ సద్దాం మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధికి మందులు లేవని నివారణ ఒక్కటే మార్గమని అందు వలన ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ వ్యాధి సంక్రమణ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులతో లైంగిక సంబందాలు పెట్టు కోరాదని, ఒక్క సారి సిరంజిలను మరల వాడరాదన్నారు. రక్తమార్పిడి వలన ఈ విష యాల పై ప్రజలలో సైతం అవగాహన కల్పించి ఎయిడ్స్ రహిత సమాజ స్థావన లో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్ర మంలో కోర్ సంస్థ ఓ ఆర్ లక్ష్మి పీఈ లు ప్రసాద్, బాలాజీ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.





## తుడా టవర్స్ పనులు పరిశీలించిన ఉపాధ్యక్షులు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) ఆధ్వర్యంలో రాయల చెరువు రోడ్డులో నిర్మిస్తున్న తుడా టవర్స్ నిర్మాణ పనులను తుడా ఉపాధ్యక్షులు, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. శనివారం నగరంలోని రాయల్ చెరువు రోడ్‌లో నిర్మిస్తున్న తుడా టవర్స్‌ని ఇంజినీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం తుడా కార్యాలయంలో అధికారులతో సమావేశమై సమీక్షించారు. గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 13 అంతస్థులతో తుడా టవర్స్ లో కల్పిస్తున్న వసతులు, ఇప్పటివరకు జరిగిన పనుల వివరాలను అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మౌర్య మాట్లాడుతూ తుడా టవర్స్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని అన్నారు. రెండు అంతస్థుల్లో వాణిజ్య సముదాయాలకు, మూడు అంతస్థులు ఆఫీస్ ల వినియోగానికి, మిగిలిన అంతస్థుల్లో నివాస యోగ్యంగా నిర్మిస్తున్నా వివరాలు ప్రజలందరికి తెలిసేలా చూడాలని అన్నారు. వీలైనంత త్వరగా పనులు చేస్తే విక్రయానికి వేలం నిర్వహించెందుకు వీలుంటుందని అన్నారు. ప్లాన్, ఎలివేషన్ తదితర అంశాలను పరిశీలించి కొన్ని మార్పులు, చేర్పులను అధికారులకు, కెపిసి సంస్థ ప్రతినిధులకు సూచించారు. ఉపాధ్యక్షుల వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్రయ్య, డి.ఈ.భాషా, ఏ.ఈ.షణ్ముగం, కె.పి.సి సంస్థ ఈ.డి.సుశీల్ కుమార్, తదితరులు ఉన్నారు.

# జగన్మోహన్ రెడ్డిని ఎవరు అడ్డుకున్నారు?

**-అబద్ధాలు చెప్పడం ఇకనైనా మానుకో**

**-టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్**

**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్ :** శుక్రవారం తిరుమల శ్రీవారి దర్శన నిమిత్తం జగన్మోహన్ రెడ్డి వస్తారని వైసిపి వర్గాలు,అటు వారి సొంత సోషల్ మీడియా వర్గాలు సైతం నాలుగు రోజుల క్రితం వెల్లడించాయి. ఈ నేపథ్యంలో జగన్ అన్యమతస్తుడు కాబట్టి, డిక్లరేషన్‌పై సంతకం పెట్టిన తరువాత స్వామివారి దర్శనానికి వెళ్లాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు.దీనికి ఇష్టపడని జగన్..తిరుమల పర్యటన రద్దు చేసుకున్నారని,దీనిని పక్కనపెట్టి నన్ను అడ్డుకున్నారని ఆయన చెప్పడాన్ని టిడిపి తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు,మాజీ తుడా చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ ఖండించారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..త్వరలో తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు రానున్న నేపథ్యంలో కొన్ని రోజుల పాటు తిరుపతిలో పోలీస్ 30 యాక్ట్ అమలులోకి తెచ్చారు.కారణం ప్రపంచం నలుమూలల నుంచి లక్షలాదిమంది శ్రీవారి భక్తులు తిరుమలకు వస్తారు కాబట్టి,వారికి ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో మాజీ సీఎం, ప్రతిపక్ష నేత అయిన చంద్రబాబు నాయుడు ఇంటి గేట్లకు తాళ్లు కట్టిన సంగతి మరిచావా జగన్‌రెడ్డి అంటూ ప్రశ్నించారు. అప్పటి సీఎంగా ఉన్న నువ్వు రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా..ఆ ప్రాంతంలోని ప్రతిపక్ష నాయకులను ఇంటి నుంచి బయటకు రానీయకుండా బైండోవర్ కేసులు పెట్టడం, గృహనిర్బంధాలు చేయడం ఒకసారి గుర్తు తెచ్చుకో జగన్ రెడ్డి అన్నారు. అంతెందుకు..తనను సైతం ఆసుపత్రికి వెళ్లాలన్నా ఇంటి నుంచి బయటకు రానివ్వలేదని,ఆఖరికి అలిపిరి శ్రీవారి పాదాల వద్దకు స్వామివారి చిత్రపటంతో వెళుతున్నప్పుడు కూడా నిర్దాక్షిణ్యంగా అడ్డుకొని ఇబ్బంది పాలు చేసిన సంఘటనలు



ఉన్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రస్తుతం అధికారంలో ఉన్న.. నా ఇంటి వద్ద ఒక్క పోలీసు కూడా లేదు.అయితే ఐదేళ్ల జగన్ పాలనలో ప్రతిరోజు నలుగురు ఐదుగురు పోలీసులు తన ఇంటి వద్ద ఉండేవారని చెప్పారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటింది.ఇప్పటివరకు జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తున్నారు.ఎక్కడా ఆయనకు ప్రభుత్వం ఇబ్బంది పెట్టలేదు. అంతెందుకు తిరుపతి ఎయిర్పోర్ట్ నుంచి తిరుమల వరకు వేలాది మంది పోలీసులను బందోబస్తుగా పెట్టడం జరిగింది.తిరుమల రాకూడదని జగన్ కు నోటీసు కూడా ఇవ్వలేదని స్పష్టం చేశారు.అయ్యా జగన్ రెడ్డి..నీ ఐదేళ్ల పాలనలో తిరుమల మొత్తం భ్రష్టు పట్టించారని,నెయ్యి నుంచి ఇంజనీరింగ్ సివిల్ వర్క్ ల వరకు అన్ని చోట్ల అవినీతి జరిగింది.నీ సొంత మనుషులను చైర్మన్లుగా,ఈవో గా పెట్టి వేలకోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు.కల్తీ నెయ్యి విషయంలో ఇప్పటికే స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం (సిట్) కు సంబంధించిన అధికారులు తిరుపతికి రావడం జరిగింది.మీ అవినీతి చిట్టా మొత్తం బయటకు వస్తుందని,ఆ ఏడుకొండలవాడు వేసే శిక్ష నుండి నీతో సహా ఏ ఒక్కరు తప్పించుకోలేరని హెచ్చరించారు. సమావేశంలో తిరుపతి పార్లమెంట్ కార్యదర్శి యశ్వంత్ రెడ్డి, తిరుపతి పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి మనోహరాచారి, హేమంత్ కుమార్ యాదవ్, కట్టా జయరామ్ యాదవ్, భరణి యాదవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాస్ ఆధ్వర్యంలో " శ్రీనివాస కళ్యాణం"

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ప్రధాన కార్యదర్శి డాక్టర్.వెంకటరత్నం సూచనల మేరకు తిరుపతి కార్పొరేషన్, గాలి స్ట్రీట్ రాస్ పొదుపు సంఘాల మహిళలు బొమ్మగుంట లోని శ్రీ పద్మావతి ప్రార్ధన మహిళా మండలి నందు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక శోభను సంతరించే విధంగా, కనుల పండుగగా, వినులు వీక్షించే విధంగా, అంగరంగ వైభవంగా, గోవింద నామస్మరణతో, వేద పండితుల మంత్రాలతో శ్రీనివాస కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం మాట్లాడుతూ సామూహికంగా అందరూ కలిసి



ఇటువంటి కార్యక్రమాలు చేయడం వల్ల లోక ప్రాప్తి , కుటుంబాల అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. సృష్టికి మూలమైనటువంటి మహిళలు సామూహికంగా వ్రతాలు, పూజలు చేయడం ద్వారా సమ సమాజ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. శ్రీ పద్మావతి ప్రార్ధన మహిళా మండలి అధ్యక్షులు శ్రీమతి మహాలక్ష్మి మాట్లాడుతూ రాస్ చేస్తున్నటువంటి వివిధ సేవా కార్యక్రమాలు ముఖ్యంగా మహిళల్లో చైతన్యం కోసం మహిళా సాధికారత లక్ష్యంగా వీరి కృషి అభినందనీయమన్నారు. రాస్ జాయింట్ సెక్రెటరీ శ్రీమతి మమతా మాట్లాడుతూ మహిళలందరి కోసం లోక కళ్యాణార్థం శ్రీనివాస కళ్యాణం చేయడం మంచిదని ,వేదాలు, ఉపనిషత్తులను అనుసరించి కళ్యాణంలో ఉండే వివిధ క్రతువులను మహిళలకు వివరించి పూజించడం సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించడం వాటిపై అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో నిరుపేదలను గుర్తించి వారికి ట్రై సైకిల్, చేతి కర్రలు, దుప్పట్లు, వినికిడి యంత్రాలు, వీల్ చైర్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాస్ పొదుపు సంఘాల డైరెక్టర్ %ు%. నాగరాజు , సిబ్బంది వాణి, నాగరాజు, లీలా కుమారి, క్లస్టర్ లీడర్లు నగీన, విజయమ్మ, శారద, ముంతాజ్, హసీనా ,350 మహిళలు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

**జనసేన పార్టీ చిత్తూరు నియోజకవర్గ ఇంచార్జ్ దయరాం**

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్. అఖిలాండ బ్రహ్మాండ నాయకుడు కలియుగ దైవం శ్రీ వెం**కటేశ్వర స్వామి లడ్డు ప్రసాదంలో జంతు అవశేషాలతో ద్వారా వచ్చిన కొవ్వుతో చేయబడిన నెయ్యి ని తిరుమల తిరుపతి దేవస్థానం తయారుచేసే లడ్డు ప్రసాదంలో వినియోగించేందుకు పాత్రులైన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని జనసేన పార్టీ చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జ్ దయారాం కోరారు. శనివారం స్థానిక గాంధీ విగ్రహ కూడలి వద్ద జనసేన అధినాయకుడు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష స్ఫూర్తితో 11 రోజులపాటు నిర్వహిస్తున్న ప్రాయశ్చిత్త దీక్ష కార్యక్రమంలో ఐదవ రోజ 34వ డివిజన్ ఇంచార్జ్ హేమ రాజు నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రీజినల్ కోఆర్డినేటర్ పుష్ప, జిల్లా కార్యదర్శి యస్వంత్, జనసేన పార్టీ నాయకులు విజయ్, సోము, ఆరిఫ్, పూల చందు, దిలీప్తదితరులు పాల్గొన్నారు.



## భీమవరం గ్రామసభలో పాల్గొన్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

**నాయుడుపేట రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని భీమవరం గ్రామపంచాయతీ నందు స్వర్ణాంధ్ర-2047 మరియు స్వచ్ఛ హై సేవ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ పాల్గొన్నారు.అనంతరం ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ స్వర్ణాంధ్ర -2047 లో భాగంగా, సాంకేతికలతో కూడిన అదునాధనమైన వైద్యంలో అభివృద్ధి చెందుతున్నామని,వాతావరణం ప్రధానంగా అభివృద్ధివైపు అడుగులు వేయాలని, ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రత పాటించాలని, కాలుష్యం లేని పరిశ్రమలను ఏర్పాటు చేసుకుని నైపుణ్య అభివృద్ధిని పెంచుకోవాలని తెలిపారు,పై కార్యక్రమంలో సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు మాజీ పార్లమెంటు సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంపేట విజయభాస్కర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నెలవల అమృత సరళమ్మ, నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పెళ్లకూరు మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, మాజీ ఎంపీపీ తుపాకుల కన్నెమ్మ,మండల ప్రధాన కార్యదర్శి చెంచయ్య,వీరితోపాటు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు,స్థానిక నాయకులు తెలుగుదేశం,బిజెపి,జనసేన పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




# అవినీతిపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

**-కాంగ్రెస్ మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ చింతామోహన్**

**తిరుపతి ప్రెస్ క్లబ్,మేజర్ న్యూస్:** రూ.43 వేల కోట్లు అవినీతి చేశాడని అతనిపై సిబిఐ, ఈడీ కేసులు 30 కి పైగా ఉండటంవల్ల,16 నెలలు జైలు శిక్ష అనుభవించిన జగన్మోహన్ రెడ్డికి.. అవినీతి గురించి మాట్లాడే నైతిక హక్కు ఏమాత్రం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత,మాజీ కేంద్రమంత్రి డాక్టర్ చింతామోహన్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. శుక్రవారం తిరుమల శ్రీవారి దర్శనానికి తనును రావడానికి వీల్లేదంటూ నోటీసులు ఇచ్చారని, తనకే ఇలా జరిగితే ఎస్సీ,ఎస్టీల పరిస్థితి ఏంటని జగన్ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.అసలు నిజంగా ఎస్సీలపై,ఎస్టీలపై అంత ప్రేమ ఉంటే..ఎస్సీ కార్పొరేషన్ను ఎందుకు నిర్వీర్యం చేశారని ప్రశ్నించారు.ఎస్సీ కార్పొరేషన్ నిధులను ఇతర వాటికి మళ్లించి ఎస్సీలను నిలువునా దగా చేశాడని జగన్ పై ధ్వజమెత్తారు. టీటీడీ చైర్మన్ హోదాలో భూమన కరుణాకర్ రెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి చేయని అవినీతి అక్రమాలు లేవని అన్నారు. తిరుపతిలోని గోవిందరాజ సత్రాలు ఎంతో పటిష్టంగా ఉన్నాయని,ఇంకో 30 ఏళ్ల వరకు ఎలాంటి ఇబ్బంది లేకున్నా..కమిషన్ ల కోసం కక్కుర్తి పడి ఆ భవనాలను కూలగొట్టి కొత్త భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని దుయ్యబట్టారు.అప్పటి వైసిపి పాలనలోని డిప్యూటీ సీఎంలు, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి, ఇతర



మంత్రులు,బోర్డు సభ్యులు వేలాది టికెట్లను బ్లాక్లో అమ్ముకుని వందల కోట్లు సంపాదించుకున్నారని ఛీత్కరించారు.పదేళ్ల కాంగ్రెస్ పాలనలో అప్పటి బోర్డు సభ్యులు చిలక్కొట్టుడు లాగా కొద్ది సంఖ్యలో మాత్రమే టికెట్లు అమ్ముకున్నారు. అయితే ఐదేళ్ల వైసిపి పాలనలో తిరుమలను పూర్తిస్థాయిలో వ్యాపార కేంద్రంగా మార్చారని మండిపడ్డారు. శ్రీవారి లడ్డూలు కల్తీ జరిగిందని,దీనిపై సిట్ విచారణ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేశారని అన్నారు.చంద్రబాబు నాయుడు రాష్ట్రస్థాయి నేత కాదని,దేశ స్థాయి నాయకుడని..కాబట్టి తిరుపతి విషయాన్ని పక్కన పెట్టి ఆయన కేంద్రంలో చక్రం తిప్పాలని సూచించారు.తిరుమలలో జరిగిన అవినీతిపై అక్కడి ఉద్యోగులను ఇబ్బంది పెట్టకుండా జరిగిన అవినీతికి కారణమైన అప్పటి బోర్డు సభ్యులను విజిలెన్స్ తో విచారణ జరిపించాలని తెలిపారు.జరిగిన అవినీతిలో ఏ ఒక్క ఉద్యోగికి సంబంధం లేదని, వారు చాలా నిజాయితీపరులని అన్నారు.

## పాఠశాలకు హాకీ క్రీడా పరికరాల బహూకరణ



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** విందూరు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పాఠశాల హాకీ క్రీడాకారులకు బాలాయపల్లి మండలం మన్నూరు గ్రామానికి చెందిన చెన్నైలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బట్టే పాటి మురళీ కృష్ణ రూ.10 వేల విలువ చేసే హాకీ స్టిక్స్, బాల్స్‌ను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జు నరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న దాత మురళీ కృష్ణను అభినందించారు. దాత మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా చక్కగా రాణించాలని శుభాశీస్సులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల పీడీ కరీముల్లా ఖాన్, ఉపాధ్యాయులు జోసెఫ్, వేణు, దయాకర్, పుల్లంరాజు, ప్రవీణ్ గురు, రాజశేఖర్, బాలమురళి, గ్రామంలోని సీనియర్ క్రీడాకారులు నిఖిల్‌రెడ్డి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## మన ఇల్లు మన గౌరవంపై గ్రామసభ



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మన ఇల్లు మన గౌరవం, పారిశుద్ధ్యంపై ప్రజల్లో అవగాహన పెంచడానికే గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో లక్ష్మీపతి అన్నారు. కార్వేటినగరం మేజర్ పంచాయతీ పద్మ సరస్సు గిరిజన కాలనీలో స్వచ్ఛతహి సేవా, మన ఇల్లు మన గౌరవం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో భాగంగా అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన ఇల్లు మన గౌరవం ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఇందులో ప్రజలందరూ పాల్గొని పారిశుద్ధ్యం పైన అవగాహన పెంచుకోవాలని అన్నారు. మన ఇల్లే కాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యంలో లోపాలు ఉంటే సరిదిద్దుకునేందుకు సంవత్సరంలో రెండు వారాల పాటు దేశం మొత్తం ఈ కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. పచ్చదనం, పరిశుభ్రత గురించి తెలుపుతూ పలు చోట్ల అవగాహన కల్పిస్తూ ప్రదర్శనలు చేస్తున్నామని అన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వలన కలిగే లాభాల వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి ధనంజయవర్మ, పంచాయతీ కార్యదర్శి మణి సచివాలయ సిబ్బంది అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజుపల్లిలో మనఇల్లు మనగౌరవం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని రాజు పల్లి గ్రామంలో శనివారం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాన్ని సచివాలయ ప్రత్యేక అధికారి తులసీరామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గత ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లు వివిధ నిర్మాణ దశల్లో ఉన్న వాటిని 2025 మార్చి నెల లోపల ఇంటి నిర్మాణాలు పూర్తి చేయడమే ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశమని లబ్ధిదారులకు తెలి యజేశారు. డ్వాక్రా సంఘాల్లో సభ్యులు ఉంటే ఆర్థిక సహాయం కూడా చేయాలని సంఘ మిత్రాలకు సూచనలు చేసారు. దీనితోపాటు సిమెంటు కూడా అందుబాటులో ఉందని ఆయ న లబ్ధిదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి భాను ప్రతాప్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, మంజునాథ రెడ్డి, నాగరాజ్ యాదవ్, చందు యాదవ్, నారాయణరెడ్డి, గణేష్, మునీంద్ర, కిరణ్, కార్యదర్శి అంజలీదేవి, శ్రీకాంత్, సచివా లయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవాలయాల్లో వైకాపా నాయకులు పూజలు



**శాంతిపురం, మేజర్‌న్యూస్:** వేంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్టను ప్రసాదాన్ని బ్రస్టు పట్టించేలా ప్రవర్తిస్తున్న కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని వైసీపీ నేతలు శనివారం మండల పరిధిలోని పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కెను మాకులపల్లి కోదండరాముల స్వామి దేవాలయం, చౌడంపల్లి శ్రీరాములు దేవాలయం, నంజంపేట కోదండరామస్వామి దేవాలయం, బెల్లకోగిలలో ఈశ్వరుని దేవాలయం, దండికుప్పం వెంకటేశ్వర దేవాలయంలో మండలంలో ఇంకా పలు దేవాలయాల్లో వైకాపా నాయకులు కార్యకర్తలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి, వైసీపీ నాయకులు, సర్పంచులు ఏవి జయరాం, పద్మ, భాస్కర్, ఫారెస్ట్ మాజీ డైరెక్టర్ కృష్ణమూర్తి, ఎంపీటీసీ రాజప్ప, కెను మాకులపల్లి పార్టీ అధ్యక్షులు నాదముని, మురళీమోహన్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, అశ్వత్ నారాయణ, లోకేష్ రెడ్డి, కేశవరెడ్డి, శంకర్, రామ్మూర్తి, అప్పిరెడ్డి, శంకరప్ప పాల్గొన్నారు.

## చెత్త సేకరణ కేంద్రాల్లో పరిశుభ్రత

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ హి సేవా కార్యక్రమాల్లో భాగంగా శనివారం పచ్చికాపలం చెత్త సేకరణ కేంద్రం వద్ద పరిశుభ్రత కార్యక్రమాన్ని ఈవోపీఆర్డి పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించారు. పచ్చికా పలం పరిసర ప్రాంతాల నుండి సేకరించిన చెత్తను డంపింగ్ యార్డ్‌లో నిల్వ ఉంచే ప్రదేశంలో పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ప్రజల్లో స్వచ్ఛత కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిడిఓ మోహన్ కుమార్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## డిక్లరేషన్ ఇవ్వడానికి ఇష్టం లేక శ్రీవారి దర్శనాన్ని రద్దు చేసుకున్న జగన్

### - బిజెపి నేత కోలా ఆనంద్



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ శనివారం నాడు విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తిరుమల డిక్లరేషన్ ఇవ్వడానికి ఇష్టం లేకుండా తన పర్యటనను రద్దుచేసుకొని, కులాలు మధ్య చిచ్చు పెట్టి అధికార ఎన్డీయే పక్షాలు మీద బురద చల్లడానికి ప్రయత్నం చేస్తున్నరన్నారు. జగన్ మీరూ అధికారంలో ఉన్న ఐదు ఏండ్లు రాష్ట్రంలో వ్యవస్థలను అధికార్లును అడ్డం పెట్టుకొని విచ్చిన్నం చేస్తూ రాష్ట్రాన్ని అత:పాతాళానికి తొక్కి నాశనం చేసిందీ మీరూ కదా! మీ అధికారంలో శ్రీ వారి దర్శనానికి వచ్చినప్పుడూ ఆరోజుల్లోనే మేము డిక్లరేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశాం. కానీ రూల్స్ అతిక్రమించి ప్రవర్తించారు. ఇప్పుడూ అలాగే చేయాలని చూస్తే, ఆదేవదేవుడు కూడా వీ ఎకు దర్శనానికి అనుమతి ఇవ్వలేదని మీరు గుర్తుంచుకోండి! జగన్. తమ తప్పులను సరిదిద్దికోకుండా గోవులు మీద, అధికార ఎన్డీయే పక్షాలు మీద, కులాలు మధ్య చిచ్చు రేపడం, బిజెపి నాయకులు మీద బురద చల్లుకుంటూ నిందారోపణలు చేయడం మీకు తగదని ఆనంద్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, రాష్ట్ర అధికార ప్రతినిధిలు జీ. భాను ప్రకాష్ రెడ్డి, సామంచి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శిలు వర ప్రసాద్, మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, డాక్టరు శ్రీహరి, పొనగంటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కలియుగ వైకుంఠవాస కూటమి పార్టీలకు మంచి బుద్ధి ప్రసాదించు

### - మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తొండమాన్ పురం శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ పాలక మండలి చైర్మన్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదాలపై వస్తున్న అపవిత్ర భావాలు తొలగిపోయే విధంగా ఆ దేవదేవుడు కరుణించాలంటూ ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం బిజెపి నాయకులు ప్రతినిత్యం అబద్ధాలు మాట్లాడుతూ ఆ దేవదేవుడు కలియుగ వెంకటేశ్వర స్వామిని నడివీధిలోకి లాగుతున్నారని వారికి ఆ దేవదేవుడు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. వారి వారి రాజకీయ స్వలాభాలు కోసం దేవుళ్ళు వారి ప్రసాదాలు సైతం రాజకీయాలు చేస్తూ ఆలయ పవిత్రతలను భ్రష్టు పట్టిస్తున్నారని. ఇకనైనా శ్రీవారి ప్రసాదాలు పై రాజకీయాలు చేయడం మానుకొని తిరుమల పవిత్రతను పరిరక్షించుకునే విధంగా ప్రస్తుత అధికారి పార్టీ నాయకులకు ఆలోచనలు రావాలని. ఆ దేవదేవుని కోరుకున్నామని. దానిని ప్రస్తుత ముఖ్యమంత్రి నారచంద్రబాబునాయుడు అదేవిధంగా బిజెపి నాయకులు జనసేన నాయకులు పాటించాలని కోరారు. రాష్ట్రంలో దేవుని సైతం రాజకీయాలు చేస్తూ ఆలయ పవిత్రతలను భంగం చేస్తున్నారని వీటిని కాపాడవలసిందిగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారని, కలియుగ దైవం అయినటువంటి వెంకటేశ్వర స్వామి ప్రసాదాలుపై జరుగుతున్న దుష్ప్రచారలపై ప్రధాని నరేంద్ర మోడీ సరైన విచారణ జరిపించి,లడ్డు ప్రసాదంపై జరుగుతున్న దుష్ప్రచారనీ సుమోటోగా ప్రధాని స్వీకరించి, కలియుగ దైవం అయినటువంటి వెంకటేశ్వర స్వామి ప్రతిష్టను కాపాడవలసిందిగా వారు ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. స్వామివారి ప్రతిష్టలు కాపాడాలని సదుద్దేశంతోనే తాము సుప్రీంకోర్టు న్యాయస్థానంలో విచారణ కోరామని తెలియజేశారు.



## స్వర్ణాంధ్ర పోస్టర్ ఆవిష్కరణ

### - టీడీపీ నేత రెడ్డివారి గురవారెడ్డి

**ఏర్పేడు, మేజర్‌న్యూస్ :** ఏర్పేడు మండలం మన్నసముద్రం గ్రామంలో గ్రామ సభ జరిగింది ఈ గ్రామ సభలో స్వర్ణాంధ్ర 2047 పోస్టర్ అధికారులు. నాయకులుతో కలిసి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన వెంటనే అధికారులను మీ వద్దకే పంపి మీ ద్వారా మీకు కావలసిన కార్యక్రమాలను తెలుసుకుని ప్రజలకు కావాల్సిన పనులను తీర్చే ప్రజా ప్రభుత్వం చంద్రబాబు నాయుడుది అన్నారు. స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వారు ఆర్థికంగా ప్రజలంతా నిలదుక్కోవాలని వాటికి సంబంధించిన కార్యక్రమాలను అధికారుల ద్వారా ప్రజలకు వివరించే బాధ్యత అన్నారు. ప్రపంచంలోనే ఆంధ్ర రాష్ట్రం అగ్రగామిగా నిలవాలని ఆలోచనలు చంద్రబాబు నాయుడు రూపకల్పన చేస్తున్నాడు గతంలో విజన్ 20 20 ద్వారా ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉండి పరిశ్రమలు తీసుకువచ్చి రాష్ట్ర అభివృద్ధికి యువతకు ఉద్యోగాలు కల్పించే దాంట్లో భాగంగా చంద్రబాబునాయుడు కృషి చేశారని తెలిపారు. దానికి నిదర్శనమే సైబరాబాద్ నిర్మాణం ఆరోజు ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో భారత్ బయోటెక్ పరిశ్రమ అభివృద్ధి చెందడం ఆ యొక్క భారత్ బయోటెక్ ద్వారా 2020 లో వచ్చిన కరోనా మహమూరికి కోవాక్సిన్ రావడం ప్రజలందరికీ ఈరోజు గుర్తు చేస్తున్నాం ఈ కార్యక్రమంలో మనసముద్రం గ్రామ తెలుగుదేశం నాయకులు సదా శంకర్ నాయుడు. యూనిట్ ఇంచార్జ్ మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య. గ్రామ నాయకులు వెంకటేష్. తులసిరామ్. పంచాయతీ సెక్రెటరీ శంకరయ్య. వీఆర్వో మణి. సచివాలయ సిబ్బంది. గ్రామస్తులు పాల్గొన్నారు.



## గృహనిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన



**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** రాష్ట్ర గృహ నిర్మాణశాఖ నిర్మించిన లేఔట్లలో ఇంకా పనులు మొదలు పెట్టని లబ్ధిదారులకు స్థానిక ఎంపీడీవో అబ్దుల్ రహీం శనివారం అవగాహన కల్పించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ఆదేశాల మేరకు మండలంలోని కోగిలేరు గ్రామపంచాయతీలో గల హౌసింగ్ కాలనీలో శనివారం మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ హౌసింగ్ కాలనీలో, సొంత స్థలం ఉన్నవారికి గతంలో ప్రభుత్వం ద్వారా ఇల్లు మంజూరయ్యాయని, కొంతమంది లబ్ధిదారులు ఇప్పటివరకు నిర్మాణాలు పూర్తిస్థాయిలో చేయలేదని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు డ్వాక్రా సంఘాలలో ఉన్న సభ్యులకు పొదుపు ఖాతాల నుండి రుణాలు మంజూరు చేస్తారని ఎంపీడీవో పేర్కొన్నారు. ఆ డబ్బుతో ఇంటి నిర్మాణపనులను ప్రారంభించాలన్నారు. కోగిలేరు గ్రామపంచాయతీ సర్పంచ్ రమేష్ బాబు మాట్లాడుతూ నిరుపేదలకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలతోపాటు గృహాలను కూడా మంజూరు చేసిందని అయితే లబ్ధిదారులందరూ అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఇప్పటికైనా పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణపు పనులు చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కోగిలేరు చెందిన ముగ్గురు లబ్ధిదారులు పొదుపు సంఘాల నుండి నగదు అప్పుగా తీసిఇవ్వాలని కోరగా ఎంపీడీవో సంబంధిత పొదుపు ఖాతాల నుండి వారికి నగదు అప్పుగా మంజూరు చేయాలని సంఘమిత్రకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చిన్న రెడ్డెమ్మ, హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్, సచివాలయ సిబ్బంది వనజ, నజీర్ భాష, జ్యోతిస్వరూప్, వాణి, టెక్నికల్ అసిస్టెంట్ పల్లవి, అజిత, మాజీ సర్పంచ్ శివయ్య, నాయకులు నాగేశ్వరరావు వెంకటరమణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కెడిసీ విద్యార్థుల సారథ్యంలో స్వచ్ఛత హీ సేవాకార్యక్రమం




**కుప్పం,మేజర్ న్యూస్:** స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు, కుప్పం మండల పరిధిలోని నడిమూరు ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థులను కలిసి చెట్లు పెంపకం, పర్యావరణ , పరిశుభ్రత సారథ్యం యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. రైల్వే స్టేషన్ , బస్టాండ్ ప్రాంగణాన్ని శుభ్రపరిచి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావుకు అందజేసారు. ఈ సంధర్భంగా కమిషనర్ విద్యారుల సామాజిక బాధ్యతను ప్రశంసించారు. వైస్‌చైర్మన్ సాగర్‌రాజ్ మాట్లాడుతూ విద్యార్థులలో సమాజం పట్ల అంకిత భావం పెంపొందించే మరెన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డి. సుధారాణి, కుప్పం లయన్స్ క్లబ్ సభ్యులు, కెడిసీ ఎన్ ఎస్ ఎస్ మరియు లీయో క్లబ్ విద్యార్థులు, ఎన్ ఎస్ ఎస్ అఫీసర్ నగేష్, పిజికల్ డైరెక్టర్ సుధాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ జయంతి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలం నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ పాథమికోన్నత పాఠశాలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్, జాతీయనాయకులు, సుప్రసిద్ధ తెలుగుకవి గుర్రం జాషువా జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి మాట్లాడుతూ చిన్న వయసులోనే ఉరికంబమెక్కి మరణం అంటే నాకు భయం లేదు, నా మరణంతో భయపడి బ్రిటీష్ వాడు నా దేశం వదిలిపోతానంటే నేను మరణించడానికి ఎప్పుడూ ముందుంటానని భారతీయుల కోసం అనుక్షణం పోరాడిన వీరుడు, నేటి బాలలకు, యువతకు స్ఫూర్తిదాయకమైన స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశ్రాంత తెలుగు పండితులు బట్ట దేవదానం రచించిన సులభ వ్యాకరణ బోధన పుస్తకాలను ప్రధాన ఉపాధ్యాయుల ద్వారా పిల్లలకు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి, వాణిశ్రీ, మాధవన్, ఆంజప్ప,గంగాధర్, రాజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## మా పంచాయతీకి పశువుల డాక్టర్‌ను నియమించండి

28సీటీఆర్16

పుంగనూరు, మేజర్‌న్యూస్: పుంగనూరుమండలంలోని బీంగానపల్లి పంచాయతీలో గత మూడు నెలలుగా పశువుల డాక్టర్ లేకపోవడంతో రైతులు పశువులకు ఆరోగ్యం బాగా లేకపోతే ప్రైవేట్ పశువులడాక్టర్లను పిలిసి పశువుల ఆరోగ్యాన్ని బాగు చేసుకుంటున్నారు దానివల్ల రైతుల జేబులకు చిల్లులు పడుతున్నాయి ఈ విషయమై శనివారం పశుసంవర్తక శాఖ ఏడి మనోహర్ ని భీంగనపల్లి దుర్గం రామానుజులు, వెంకటరమణ (ఎక్స్ సర్పంచ్) కలవుగా ఏడి మాట్లాడుతూ నిజమే మూడు నెలల నుండి డాక్టర్ సురేంద్ర విధులకు హాజరు కాలేదు అందువల్ల అతనికి జీతం కూడా ఇవ్వలేదు తొందరలోనే డాక్టర్ను ఏర్పాటు చేస్తామన్నారు.



## పొన్నంగూర్ ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవం



**కుప్పం,మేజర్ న్యూస్:** పౌర హ క్కుల దినోత్సవాన్ని పురస్కరిం చుకుని కుప్పం మండల పరిధి లోని మల్లానూరు పంచాయితి, పొన్నంగూరు ఎస్సీ కాలనీలో తాసిల్దార్ చిట్టి బాబు అధ్యక్షతన పౌర హక్కుల దినోత్సవంను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని పౌరహక్కులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఉంటారని రాజ్యాంగం ద్వారా సక్రమంగా ఉన్న హక్కులను ప్రతి ఒక్కరూ పొందాలని సూచించారు. ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఉంటారని రాజ్యాంగం ద్వారా సక్రమంగా ఉన్న హక్కులను ప్రతి ఒక్కరూ పొందాలని సూచించారు.కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు ఎంపీ ప్రకాష్, కుప్పం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజ్ కుమార్, దళిత సంఘ నాయకులు అన్నాదురై, కళై సెల్వం, గణేష్, సుధాకర్ అజిత్, 29 శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

## మద్యం స్వాధీనం - వ్యక్తి అరెస్ట్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు పెద్దపంజాణి ఎస్ఐ సహదేవి తెలిపారు. పెద్దపంజాణి మండలం నిదిగుంట గ్రామానికి చెందిన మునిరత్నం కుమారుడు సుబ్రమణ్యం అనే వ్యక్తి 96 కర్ణాటక మద్యం టెట్రా పాకెట్లను అక్రమంగా తరలిస్తుండగా తన సిబ్బందితో అతనిని అరెస్టు చేసి మద్యం స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండుకు పంపినట్లు ఆమె తెలిపారు.




# జగన్ కు నోటీసులు ఇవ్వడం అబద్ధం!

**-అప్పుడు తునిలో కులాల మధ్య చిచ్చు..నేడు మతాల మధ్య చిచ్చు**

**-ఇకనైనా వాటికి స్వస్తి పలకాలని జగన్ కు కిరణ్ రాయల్ సూచన**



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనానికి రాకూడదని రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్. జగన్మోహన్ రెడ్డికి పోలీసులు నోటీసులు ఇవ్వడం పచ్చి అబద్ధమని జనసేన తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ కిరణ్ రాయల్ స్పష్టం చేశారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ..మరో ఐదు రోజు ల్లో తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగ నున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి అసౌ కర్యం కలగకూడదనే ఉద్దేశంతో.. తిరుపతి అలాగే తిరుమలలో ఎక్కడ రాజకీయ సమావేశాలు కానీ ర్యాలీలు కానీ జరపకూడదని పోలీసులు 30 యాక్ట్ తీసుకొచ్చారన్నారు. కల్తీ నెయ్యి విషయంలో ఇప్పటికే ప్రపంచంలోని హిందువులు మొత్తం బాధపడుతున్నారని, ఇది చాలా సున్నితమైన విషయం కాబట్టి వైసిపి నేతలకు పోలీసులు నోటీసు ఇవ్వడం జరిగింది. కానీ..శుక్రవారం సాయంత్రం ప్రెస్ మీట్ పెట్టి తనను తిరుమలకు రానీయకుండా తనకు నోటీసులు ఇచ్చారని ఐదేళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి నిస్సిగ్గుగా అబద్ధం చెప్పడం విచారకరం అన్నారు.బిజెపి, టిడిపి,జనసేన నేతలు వేలాదిమంది తనపై,తన కార్యకర్తలపై దాడులు చేయాలని పన్నాగం పన్నారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యేలు భూమన కరుణాకర్ రెడ్డి,చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిలు తిరుపతి జిల్లా నుండే కాక పక్క జిల్లా నుండి సైతం 30 వేల మంది వైసీపీ కార్యకర్తలను తిరుపతిలో డంపు చేశారని అన్నారు. గతంలో కోడి కత్తి డ్రామా,గులకరాయి డ్రామా ఆడినట్లే .. నేడు తమ వారిపై తమ వాళ్లే దాడి చేయించుకుని ఆ నెపాన్ని కూటమి ప్రభుత్వ నాయకులపై వేయాలని దుష్టపన్నాగం జగన్ పన్నాడన్నారు. అయితే ఇతని నిజస్వరూపం తెలిసిన రాష్ట్ర డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్.. ఎవరు కూడా ఎలాంటి తొందరపాటు చర్యలకు పాల్పడకుండా సహనంతో ఉండాలని తమ జనసైనికులకు సూచన ఇవ్వడంతో తామందరూ మౌనంగా ఉన్నాము.దీంతో తిరుపతిలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, దీంతో జగన్ మోహన్ రెడ్డికి చాలా బాధ కలిగినట్లు ఉందని ఎద్దేవా చేశారు. శ్రీవారికి అత్యంత ప్రియమైన లడ్డు విషయంలో నార్త్ ఇండియా భక్తులు లడ్డూలు తీసుకోవడానికి భయపడుతున్నారని మాజీ మంత్రి, నగిరి మాజీ ఆర్కే రోజా అన్నారు.మొదట ఆమెపై టిటిడి కేసు పెట్టాలని, భక్తులకు రోజా బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.

# చంద్రబాబుకు మంచిబుద్ధి ప్రసాదించు స్వామి...

## - ఎంపీటీసీ దెయ్యాల మాధవరెడ్డి

**చంద్రగిరి, మేజర్ న్యూస్:** తిరుమల పవిత్రతకు భంగం కలిగేటట్లు సీఎం చంద్రబాబు రాజకీయాలు చేస్తున్నారని, అలాంటి వారికి ఆ దేవదేవుడు మంచి బుద్ధి ప్రసాదించాలని చంద్రగిరి ఎంపీటీసీ దెయ్యాల మాధవరెడ్డి అన్నారు. స్థానిక జమాండ్ల వీధిలో వెలసిన వరసిద్ధి వినాయక స్వామి, నడివీధి గంగమ్మ ఆలయాలలో డివిజన్ పార్టీ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ తిరుమల లడ్డు ప్రసాదం పవిత్రత ప్రపంచ దేశాలకు తెలుసని, అలాంటి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిపారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఎలాంటి వారైనా తిరుమలలో తప్పు చేస్తే శిక్ష తప్పదని ఆయన వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు అక్కసుతోనే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై నిందారోపణలు చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రతి భక్తుడు మనోభావాలను దెబ్బతీసే విధంగా, చంద్రబాబు మాట్లాడుతున్నారనారు. తిరుమలలో నిజంగా తప్పు జరిగి ఉంటే, నిరూపించి బాధ్యులైన వారిని అరెస్టు చేయాలని ఆయన తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు తిరుమలలో సత్య ప్రమాణం చేయాలని, లేకపోతే ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని తెలిపారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి, ఒక యువకుడిని ఎదుర్కొనలేక జగన్మోహన్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఇకనైనా దేవుడు చంద్రబాబు నాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించి, ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయకుండా ఉండేటట్లు చేయాలని వాళ్ళు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తానాటి చంద్రశేఖర్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, రాజమహేంద్ర, లక్ష్మి, లీలావతమ్మ, పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

**పెల్లకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి అని రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు వారి నివాసం వద్ద మాజీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి సోషల్ మీడియా లో ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను ఖండిస్తూ తీవ్ర విమర్శలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని శిరసనంబెడు, చెన్నప్ప నాయుడు పేట, నందిమాలా, రోశనూరు, ఆర్డమాల తదితర గ్రామాల్లో ఉన్న పొలాలలో ఉన్న మట్టిని అటవీ భూములను చెరువులలో నుండి అక్రమంగా గ్రావెల్ తరలించి రూపు రేఖలు మార్చింది వైసీపీ ప్రభుత్వంలోనే అని వారన్నారు. ఎన్నికల ముందు చెప్పి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మాట మార్చి ప్రజ లను నమ్మించి మోసం చేశారన్నారు.రాష్ట్రంలో సంక్షేమానికి పెద్ద పీటలు వేస్తూ పేద ప్రజలను ఆదుకుంటున్న పరిపాలన దక్షకుడు సీఎం బాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళీకృష్ణారెడ్డి,నాయకులు కాటూరు గోపాల్ రెడ్డి,కలవకోలు మునేష్, సత్యంరాజు ఉన్నారు.



## ఇంటర్నేషనల్ బైబిల్ కాలేజీ గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల



**నాయుడుపేట, మేజర్ న్యూస్:** పట్టణంలో ఇంటర్నేషనల్ బైబిల్ కాలేజీ గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ. అలాగే నియోజకవర్గ ఇన్చార్జ్ మరియు మాజీ పార్లమెంట్ సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం – అమృత సరళమ్మ దంపతులు, నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంభేటీ విజయభాస్కర్ రెడ్డి, నాయుడుపేట మండల పార్టీ అధ్యక్షులు సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దార్ల రాజేంద్ర, మొండెం బాబు,ముసునూరు శ్రీనివాసులు,బల్లి ముత్యాలయ్య,గోను బాబు, పాలిచర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి ఎస్సై

**యాదమరి, మేజర్ న్యూస్:** దూకణదారులతో ఎస్సై ఈశ్వర్ యాదవ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలోని దుకాణదారులు ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. క్రమంగా పెరుగుతున్న నేరాలను అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఫోటోలుకీలక పాత్ర పోషిస్తుందని అలాగే ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు పాల్పడే వారిని గుర్తించవచ్చని పేర్కొన్నారు. దుకాణదారులు ప్రతి ఒక్కరూ సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు.



# పాపం చంద్రబాబుదే.. లడ్డూ కుట్రపై సీబీఐ విచారణ జరిపించాల్సిందే

**టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి**

**తిరుమలలో డిక్లరేషన్ బోర్డులతో రాజకీయం చేశారు**

**ఎంపీ మద్దెల గురుమూర్తి**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుమల ఆలయ పవిత్రత మంట కలిపే విధంగా చంద్రబాబు వ్యవహరించారని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి మండిపడ్డారు. చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలంటూ తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, నెయ్యికి బదులుగా జంతువుల కొవ్వు వాడారంటూ అపవాదు వేశారని.. సీఎం హెూదాలో ఉన్న వ్యక్తి తప్పుడు వాఖ్యలు చేయడం సరికాదన్నారు. మా హయాంలో ఎలాంటి తప్పు జరగలేదని.. సీబీఐ విచారణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మాజీ సీఎం వైఎస్.జగన్‌ను శ్రీవారి దర్శనానికి రాకుండా అడ్డుకున్నారు. వేంకటేశ్వరస్వామిని వైఎస్ జగన్ ఎన్నోసార్లు దర్శించుకున్నారు. రాజకీయ ప్రాబల్యం కోసం చంద్రబాబు కుట్ర రాజకీయాలు చేశారు. వెంకన్న చౌదరి తిరుమలలో అన్యమతస్తులకు ప్రవేశం లేదంటూ పెద్ద ఎత్తున బోర్డులు పెట్టారు. వెంకన్న చౌదరి వెంకన్నకు సేవ చేయాలి. చంద్రబాబుకు కాదు. వైఎస్ జగన్ పర్యటన రద్దవ్వగానే వెంటనే ఫ్లెక్సీలు తీసేశారు. రోజుకు 700మందికి పైగా అన్యమతస్తులు తిరుమల దర్శనానికి వస్తారు. ఏనాడు డిక్లరేషన్ తీసుకోలేదని భూమన అన్నారు. మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమల పర్యటనను టీడీపీ నేతలు రాజకీయం చేశారని తిరుపతి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి ఆరోపించారు. తిరుపతిలో శనివారం ఎంపీ మీడియాతో మాట్లాడుతూ జగన్ వస్తున్నారనగానే ఎప్పుడూ లేని విధంగా తిరుమలలో డిక్లరేషన్ బోర్డులు పెట్టారన్నారు. జగన్ పర్యటన రద్దు అయినట్లు తెలియగానే ఆ బోర్డులను తొలగించారని. ఇది రాజకీయం కాదా అని ఎంపీ నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, మేయర్ శిరీష, భూమన అభినయ రెడ్డి, కార్పొరేటర్లు ఎస్కే.బాబు, ఉమా, వైసిపి నాయకులు తలారి రాజేంద్ర, కట్ట గోపి యాదవ్, యువజన విభాగం అధ్యక్షుడు అజయ్ కుమార్ పాల్గొన్నారు.



# అక్టోబర్ 1న తిరుమల ఆలయంలో బ్రహ్మోత్సవ కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**శ్రీవారి ఆలయంలో అష్టదళ పాదపద్మారాధన, వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు**

**వీఐపీ బ్రేక్ దర్శనం సిఫార్సు లేఖలు సెప్టెంబర్ 30న ఆమోదించబడవు**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 4 నుండి 12 వరకు జరగనున్న దృష్ట్యా, అక్టోబర్ 1న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించబడుతుంది. ఆ రోజు అష్టదళ పాద పద్మారాధన సేవను టిటిడి రద్దు చేసింది. తమిళంలో, కోయిల్ అంటే 'పవిత్ర పుణ్యక్షేత్రం', ఆళ్వార్ అంటే "భక్తుడు", తిరు అంటే "శ్రేష్ఠ", మంజనం అంటే "స్నానం". కోయిల్ ఆల్వార్ తిరుమంజనం అంటే గర్భగుడి, ఆలయ ప్రాంగణాన్ని భక్తులు శుద్ధి చేసే కార్యక్రమం. ఈ సమయంలో అన్ని దేవతా మూర్తులను మరియు ఇతర వస్తువులను గర్భగుడి నుండి బయటికి తెచ్చి, కర్పూరం, గంధం, కుంకుమ, పసుపు, కిచ్చిలి గడ్డ మొదలైన వాటితో కూడిన "పరిమళం" అనే సుగంధ మిశ్రమంతో శుభ్రం చేస్తారు. శ్రీవారి ప్రధాన మూర్తికి కూడా ఒక తెల్లని వస్త్రాన్ని కప్పి ఉంచుతారు. ఈ మొత్తం కార్యాచరణ ఉదయం 6 నుండి 10 గంటల వరకు ఒక మహా యజ్ఞం లా జరుగుతుంది. తర్వాత ప్రధాన దేవతపై ఉన్న వస్త్రాన్ని తొలగించి, లోపల దేవతలు, దీపం మరియు ఇతర పూజ వస్తువులను మరల లోనికి తీసుకొస్తారు.

అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, నైవేద్యం సమర్పిస్తారు. ఈ యావత్ కార్యక్రమం ఆగమ శాస్త్రం ప్రకారం నిర్వహించబడుతుంది. సంవత్సరానికి నాలుగు సార్లు ఈ వైదిక కార్యక్రమం నిర్వహిస్తారు. ఉగాది, ఆణివార ఆస్థానం, వైకుంఠ ఏకాదశి మరియు వార్షిక బ్రహ్మోత్సవాలు ముందు వచ్చే మంగళవారం ఈ వేడుకను నిర్వహించడం ఆనవాయితీ .టీటీడీ అక్టోబర్ 1న విఐపి బ్రేక్ దర్శనాన్ని (ప్రోటోకాల్ విఐపిలు మినహా) రద్దు చేసింది. కనుక సెప్టెంబర్ 30న ఎటువంటి సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. భక్తులు దీనిని గమనించి టీటీడీ కి సహకరించవలసిందిగా మనవి.

# మహిళల రక్షణ మన బాధ్యత : సీఐ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట సీఐ శరత్ చంద్ర ఈ రోజు రేణిగుంట తపస్య పాఠశాల విద్యార్థులతో స్కూల్ ప్రాంగణంలో సమావేశమై డ్రగ్స్, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, బాలికల సంరక్షణ చట్టం (ఫోక్సో చట్టం), సైబర్ క్రైమ్, రహదారి భద్రత నియమాలు మొదలగు అంశాలపై పోస్టర్లు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుడ్‌టచ్ బాడ్‌టచ్, మహిళా సంబంధిత నేరాలు, సైబర్ క్రైమ్, డ్రగ్స్, లోన్ యాప్ మోసాలు, రహదారి భద్రతా నియమాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. బాలికలు, మహిళలపై జరిగే అఘాయిత్యాల నివారణ చర్యలు మరియు ఆపత్కాలంలో తిరుపతి పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్: 8099999977 లేదా డయల్ 112ను సంప్రదించి, పోలీసుల సేవలను పొందండని ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి వివరించారు. బాలికలు మహిళలు ఏదైనా ఆపద సమయంలో డయల్ 100/112 లేదా కంట్రోల్ రూమ్ వాట్సాప్ నెంబర్ 8099999977లను సంప్రదించి పోలీసులు వారి సహాయాన్ని తక్షణమే పొందాలని సూచించారు. ఈ సృష్టికి మూలం ఒక స్త్రీ కాబట్టి అటువంటి స్త్రీలను కాపాడుకోవాల్సిన మహత్తర బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి.. ఒక్కసారి అలవాటు పడితే అవి మీ జీవితాన్ని, మీ చుట్టూ ఉన్న వారి జీవితాలను నాశనం చేస్తాయి. మీరు లేదా మీకు తెలిసిన ఎవరైనా వ్యసనంతో ఇబ్బంది పడుతుంటే టోల్ ఫ్రీ నెంబర్ 14446ను సంప్రదించి సహాయం పొందాలి. మీకు ఎవరికైనా మాదకద్రవ్యాల సంబంధిత కార్యకలాపాల సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి. మాదక ద్రవ్యాలు లేని సమాజ నిర్మాణంలో మీరు కూడా భాగస్వామ్యం కావాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాలపై అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే లింక్‌లపై క్లిక్ చేసేటప్పుడు లేదా డౌన్‌లోడ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. రహదారి భద్రత నియమాలలో భాగంగా ద్విచక్ర వాహనంలో ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదని, లైసెన్స్ లేకుండా బండి నడిపితే మీ తల్లిదండ్రుల పై కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. రహదారిపై మీ కళ్ళ ముందు ఏదైనా అనుకోని సంఘటన జరిగితే వెంటనే డయల్ 100/112ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగల పౌరులుగా రహదారి భద్రత నియమాలను పాటించి మెరుగైన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుండి మంచి క్రమశిక్షణ కలిగి, చదువుకున్నటువంటి వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ అవగాహన కార్యక్రమంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట ఎస్ఐ, పోలీసులు, తపస్య పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# భక్తులకు అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**టీటీడీ అదనపు ఈఓ సీహెచ్.వెంకయ్య చౌదరి**

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని టిటిడి అదనపు ఈఓ సిహెచ్ వెంకయ్య చౌదరి అధికారులను ఆదేశించారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, సివిఎస్‌వో శ్రీధర్‌తో కలిసి అదనపు ఈఓ భద్రతా ఏర్పాట్లపై విస్తృతంగా సమీక్షించారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శనం, వాహనసేవలు జరిగేలా చూడాలని టీటీడీ, పోలీసు ఉన్నతాధికారులను అదనపు ఈఓ కోరారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. గరుడసేవ రోజు ఇటువంటి ఇబ్బంది లేకుండా గ్యాలరీలకు అన్న ప్రసాదాలు చేరేలా చూడాలని అదనపు ఈఓకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితర అంశాల్లో టీటీడీ భద్రత, జిల్లా పోలీసులు పరస్పరం సమన్వయం చేసుకోవాలన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో ఏర్పాట్లను మరియు కార్యక్రమాలను నిశితంగా పర్యవేక్షించడానికి ముఖ్యమైన అధికారులతో ప్రత్యేకమైన వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు ఏర్పాటు చెయ్యాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జేఈఓ వీరబ్రహ్మం, సిఈ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**వెంకటగిరి నియోజకవర్గం :**

1. డక్కిలి, 2.బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**

1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

**చంద్రగిరి నియోజకవర్గం :**

1.పాకాల, 2.చిన్న గొట్టికల్లు, 3.ఎర్రవారి పాలెం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

# ఆలయాల్లో వైసీపీ నేతలు పూజలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారు వెలసి ఉన్న తిరుమల ప్రసాదంపై సీయం చంద్రబాబు నాయుడు అపవిత్రమైన ఆరోపణలను నిరసిస్తూ వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు మాజీ ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ఆదేశాలు మేరకు మండలంలోని అన్ని పంచాయతీలలో వైసీపీ నాయకులు పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని నెలబల్లి లో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, అక్కగారిపేట గ్రామంలో జడ్పీటీసీ సభ్యురాలు నన్నం ప్రిస్కిల్లా, చెంబేడు గ్రామం నందు వైసీపీ మండల అధ్యక్షులు ఒబ్బు వెంకటరత్నం, చిల్లకూరు గ్రామం నందు స్థానిక సర్పంచ్ పగడాల హరిబాబు రెడ్డి వారి వారి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తిరుమలలో లడ్డు ప్రసాదం విశిష్టతను సీయం చంద్రబాబు అపవిత్రం చేస్తున్నారని ఆయన చేసిన పాపాన్ని ప్రజలకు రాష్ట్రనికి తగలకుండా ప్రక్షాళన చేసేందుకు అలయాలల్లో పూజలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి తిరుమల పర్యటనను కూటమి నాయకులు రాజకీయం చేసారని ఆరోపించారు. జగన్ వస్తున్నారనగానే ఎప్పుడు లేని విధంగా తిరుమలలో డిక్లరేషన్ బోర్డులు పెట్టరని, జగన్ పర్యటన రద్దు అని తెలియగానే డిక్లరేషన్ బోర్డులను తొలగించారాని పేర్కొన్నారు ఇది రాజకీయం కాదా అంటూ ప్రశ్నించారు. తిరుమల ప్రసాదంపై అబద్ద ప్రచారం చేసిన వాళ్ళందరికి దేవదేవుడు రానున్న రోజుల్లో ఖచ్చితంగా బుద్ది చెబుతారని ఆయన హెచ్చరించారు.



# భగత్ సింగ్ జయంతి వేడుకలు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:**



శ్రీకాళహస్తి సిపిఎం కార్యాలయంలో విప్లవవీరుడు భగత్ సింగ్ 297వ జయంతి వేడుకలు ఉత్తేజ భరితంగా జరిగాయి. ఎస్ ఎఫ్ఐ. డివైఎఫ్ఐ ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, దేశ స్వాతంత్ర్యానికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ భగత్‌సింగ్ చదువుతున్న రోజుల్లోనే జులియన్‌వాలాబాగ్ దుర్ఘటనతో చలించిపోయారని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం 23 సంవత్సరాలకే ప్రాణత్యాగం చేసి, ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదాన్ని ఈ ప్రపంచానికి పరిచయం చేశారని అన్నారు. అసమానతలను అంతమొందించాలని, సోషలిజం కలలను సాకారం చేయాలని కోరారు. దేశ స్వాతంత్ర్యానికి అమరవీరులు కృషిని యువ తరం గుర్తించేలా ఎప్పటికప్పుడు అమరవీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు షహీద్ భగత్ సింగ్ ఇతర స్వాతంత్ర్య సమరయోధులను పాఠశాల పాఠ్యాంశాల్లో చేర్చాలని కోరారు. భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత ముందుకు రావాలని కోరారు.

# స్వాతంత్ర్య విప్లవ ఉద్యమకారుడు భగత్ సింగ్



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** భారత స్వాతంత్ర్య విప్లవ ఉద్య మకారుడు బ్రిటిష్ వారికి భార త యువరక్తం వేడి రుచి చూపి న వీరుడు భగత్ సింగ్ అని డీ.ఎం.పురం హెచ్.ఎం కేశవులు పేర్కొన్నారు. శనివారం యువ విప్లవ స్వాతంత్ర్య యో ధుడు భగత్ సింగ్ 118వ జయంతి ఘనంగా నిర్వహించారు. కిషన్ సింగ్ , విద్యావతి ల పుత్రుడు భగత్ సింగ్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్య కోసం డిల్లి వీధుల్లో ఎర్రకాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచిన విధానాన్ని భగత్ సింగ్ విప్లవ పోరాట విశేషాలను సీనియర్ సోషల్ ఉపాధ్యాయిని హరిత విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు వినాయక్, విధా శశంక్, వెంకట్ సాయిలు భగత్ సింగ్ వేష ధారణతో ఇంక్విలాబ్ జిందాబాద్, వందే మాతరం నినాదాలు చేస్తూ దేశ భక్తిని పురికొల్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సరస్వతి, హరిత, మాలతి, సుమతీ, తిరుమలరాజు, సుబ్రమణ్యం రెడ్డి, చిన్నయ్య చెట్టి, వెంకటరమణయ్య, డెల్లిబాబు, రాములు, రంజిత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వేణుగోపాల స్వామి ఆలయంలో అన్నదానం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:**



కార్వేటి నగరంలో వెలసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో శని వారం ఉదయం అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద కార్వేటి నగరం చెందిన భాస్కర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి నట్లు ఆలయ అధికారి సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంట్లో వద్ద శుభకార్యాలు నిర్వహించే సమయంలో ఎవరైనా చేయాలని తెలిస్తే వెంటనే కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు.

# పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** స్థాని క జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 కార్యక్ర మంలో భాగంగా మండల స్థాయి వ్యాసరచన పోటీలు జరిగాయి. ప్రధానోపాధ్యా యులు పి నాగరాజు రెడ్డి ప్రసంగిస్తూ స్వర్ణాంధ్రప్రదేశ్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రాబోయే ఐదు సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ ఏ విధంగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలో విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యాసరచన రూపంలో తెలియజేస్తారు. ఈ విధంగా పాఠశాల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొంటారు. ఈ విధంగా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఎవరైతే గెలుపొందుతారో వారి యొక్క



అభిప్రాయం తీసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, ఆనంద్, శివ శంకర్ రెడ్డి, మునిరత్నం, మురళి, అరుణకుమారి, ఈశ్వం, మండల స్థాయి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సరిగమప సీజన్ 16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** జీ తెలుగు ఆవిర్భావం నుంచి విలక్షణమైన ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలు, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. వినోదాల పరంపరను కొనసాగిస్తూ జీ తెలుగు పాపులర్ షో సరిగమప సరికొత్త సీజన్తో వచ్చేస్తోంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో విజయవంతంగా 15 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు సరిగమప తన తదుపరి సీజన్ను ఘనంగా ప్రారంభిస్తోంది. సరిగమప సీజన్ -16 ది నెక్స్ట్ సింగింగ్ యూత్ ఐకాన్ సెప్టెంబర్ 29న, సా 6:00 ప్రారంభం, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో 'స రి గ మ ప' కొత్త సీజన్ ప్రారంభం కానుంది. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ దేవ్ నాయకత్వం వహిస్తారు. ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు.

# రాజకీయ పార్టీలు నాయకులతో తాహశీల్దార్ సమావేశం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:**



శ్రీకాళహస్తి తాహసిల్దార్ కార్యాలయంలో శనివారం ఓటర్స్ స్పెషల్ సమ్మర్ రివిజన్ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశం తాహ సిల్దార్ లక్ష్మీ నరసింహ రావు ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలు నాయకులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో తాహ సిల్దార్ లక్ష్మి నరసింహారావు, ఎలక్షన్ డిటి రవిచంద్రబాబు. సిపిఐ, బిజెపి, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 1500 మంది ఓటర్లు కంటే ఎక్కువ ఉన్న పోలింగ్ బూత్ లను రివిజన్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా రేణిగుంట మండలం తారక రామా నగర్ పోలింగ్ బూత్ ను 1500 కంటే ఎక్కువగా ఉన్న సందర్భంగా రివిజన్ చేయనున్నట్లు తెలిపారు.

# అక్రమార్కుల గుండెల్లో దడ పుట్టిస్తున్న ఎస్సై మల్లికార్జున్

**వరదయ్య పాలెం మేజర్ న్యూస్:** అక్రమ కార్యక్రమాలు, అక్రమ రవాణా చేసే మాఫియాను ద్విచక్ర వాహనాలపైనే చక్కర్లు వేస్తూ(మఫ్టీలో) మండలాన్ని చుట్టేస్తూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం రాజీ పడకుండా విధి నిర్వహణలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలపై హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు. శాంతి భద్రతలే ప్రధాన అంశంగా... బెల్ట్ షాపుల పై అనుమతులు లేకుండా అక్రమ రవాణా చేసే వారిపై, నిఘా పెట్టి పకడ్బందిగా చట్టం వచ్చును బిగిస్తున్న ఎస్సై మల్లికార్జున. గతంలో లాగా కాకుండా భిన్నంగా ....ఫిర్యాదులు అందిన వెంటనే విచారణ చేపట్టి చట్ట పరిధిలో బాధితులకు ఏ మేరకు రక్షణ కల్పించాలో కల్పిస్తూ వెంటనే స్పందిస్తున్న ఎస్సై నాగార్జున , సత్యవేడు సీఐ మురళి , డీఎస్పీ , జిల్లా ఎస్పీల పూర్తి ప్రోత్సాహంతో ఈ యువ పోలీస్ అధికారి విధి నిర్వహణను విమర్శకులు(%షతీఅ-అఎం%) సైతం ప్రశంసిస్తున్న వైనం... ఏది ఏమైనా గతంలో మండలం మాఫియా అడ్డాగా ఉండే పరిస్థితులు బహిరంగ రహస్యం...

# సీఐటీయూ మండల కన్వీనర్‌గా వెంకటేష్

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్:** సీఐటీయూ



శ్రీకాళహస్తి మండల కన్వీనర్‌గా కావేరిపాకం వెంకటేష్ నియమితులయ్యారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో శనివారం సీఐటీయూ శ్రీకాళహస్తి మండల కమిటీ సమావేశం జరిగింది. కన్వీనర్‌గా వెం కటేష్, కో-కన్వీనర్‌గా మనోహర్ ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. సభ్యులుగా అన్వర్ బాషా, మునిచంద్ర, ప్రసాద్ లు నియమితులయ్యారు. అసంఘటిత రంగ కార్మికులను సంఘటితం చేసి, వారి సమస్యల పరిష్కారానికి సీఐటీయూ మండల నూతన కమిటీ ముందుండి పోరాడాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య సూచించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుతుఘాదంతో పాడిఆవు మృతి

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీ కోట చెరువు దళితువాడ సమీపంలో చేతికందే విధంగా విద్యుత్ ట్రాన్స్ఫారం ఉండడంతో విద్యుత్ షాక్ గురై ఆవు మృతి చెందింది.. ఈ విద్యుత్ ట్రాన్స్ఫారం చేతికందే విధంగా ఉందని గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో విద్యుత్ ట్రాన్స్ఫర్ అని ఎత్తు పెంచాలని దళితులు తెలిపారు. పాడి ఆవు మృతి చెందిన కుటుంబాన్ని విద్యుత్ శాఖ అధికారులు ఆదుకోవాలని కమ్యూనిస్టు నాయకులు సుబ్రమణ్యం అన్నారు. దాదాపు ఒక గంట సేపు చిత్తూరు పుత్తూరు జాతీయ రహదారిలో వాహనాలు నిలిచిపోయింది. బాధితులకు నచ్చ చెప్పడంతో ధర్నాని విరమించారు.



# సీఎం బాబుపై విమర్శలు చేస్తే ఊరుకోం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచికిష్టయ్య అన్నారు. మండలంలోని తల్వాయిపాడు నందు హెూటల్ హైవే క్రాస్‌లో ఉమ్మడి నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి సోషల్ మీడియాలో ప్రభుత్వంపై చేసిన ఆరోపణలను ఖండిస్తూ వారిపైఘాటైన విమర్శలు చేశారు. ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు సంచి కృష్ణయ్య మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మండలంలోని శిరసనంబేడు, చెన్నప్ప నాయుడుపేట, రోశనూరు, నందిమాల ఎర్రగుంట తదితర ప్రాంతల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా గ్రావెల్ మట్టి తరలించి వైసీపీ నాయకులు భారీగ దోచుకున్నారన్నారు. గత ప్రభుత్వంలో ఇటుక బట్టీలకు మట్టిని తరలించ లేదా అంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమమే ధ్యేయంగా, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తు న్నారని సూపర్ సిక్స్ పథకాలను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కోటిగా నెరవేరుస్తున్నారని వారు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా పింఛన్‌ని అమలు చేశారని అన్నా క్యాంటీన్ల రూపొందించారని మెగా డీఎస్సీ పోస్టులు భర్తీలు చేశారని రానున్న రోజుల్లో కూడా సూపర్ సిక్స్ పథకాలు రాష్ట్ర ప్రజలకు అందిస్తారన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు పేదప్రజలకు అమలు చేస్తున్న పరిపాలన దక్షకుడు నారా చంద్రబాబునాయుడుపై లేనిపోని ఆరోపణలు చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేవా రెడ్డి నాగేంద్రప్రసాద్ రెడ్డి, నాయకులు తాళ్ల యుగంధర్ గౌడ్, మారాబత్తిన గురవయ్య, మేకపిల్ల రవి, కలపాటి సురేష్, మెరుం చంద్ర, రాపూరు పరుశురాం ఉన్నారు.

## దీక్ష చేపట్టిన విజయ్ మల్లాం



**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** మండలంలోని చెంబెడు గ్రామానికి చెందిన జనసేన పార్టీ మండల అధ్యక్షులు విజయ్ మల్లాం మూడు రోజులు దీక్ష చేపట్టారు. తిరుమలలో జరిగిన లడ్డు కల్తీ విషయంలో ఉప ముఖ్యమంత్రి కొణేదల పవన్ కళ్యాణ్ చేస్తున్నా ప్రయాశ్చిత్త దీక్షకు మద్దతుగా పెళ్లకూరు మండలంలో కూటమి నాయకులు చెంబేడు గ్రామంలో వేంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రాయశ్చిత్త పూజలు నిర్వహించారు. మండల జనసేనా అధ్యక్షుడు విజయ్ మల్లాం మూడురోజుల ప్రాయశ్చిత్త దీక్ష చెప్పట్టారు. ఈ కార్ర్యమంలో టీడీపీ నాయకులు మరపురు మస్తాన్ రెడ్డి, మల్లి రెడ్డి, వేలూరి రమణయ్య, ముసిలిపేటి బాలాజీ, పాలచ్చురు గిరి, నాగార్జున, మునీంద్రా, జనసేనా నాయకులు మండల ప్రాధానా కార్యదర్శి సందీప్, వేణు, ఉపేంద్ర, కుపేంద్ర, సాయి, ప్రసన్న, చక్రి పాల్గొన్నారు.

## రైతు సేవా సహకార సంఘం మహాజన సమావేశం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** నరసింగాపురం రైతు సేవ సహకార సంఘంలో శనివారం ఎండి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన మహాజన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ ఉమాపతి తో పాటు పలువురు అధికారులు హాజరయ్యారు. రైతులు మహాజన సమావేశానికి హాజరై తమ సమస్యలను తెలియజేశారు. మహాజన సమావేశంలో నర్సింగాపురం రైతు సేవ సహకార సంఘం మాజీ చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి మాట్లాడుతూ రెడ్డి వారి నాగమణి రెడ్డి ఆశీర్వాదంతో నరసింగాపురం రైతు సేవా సహకార సంఘం ఏర్పడిందని చెప్పారు. ఈ సహకార సంఘాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి రైతులకు అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతు నాయకులు సుబ్రహ్మణ్యం యాదవ్, గంగిరెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించాలని పూజలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాష్ట్ర వైఎస్ఆర్‌సిపి పిలుపుమేరకు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలనుసారము అభిషేక అర్చనలు 116 టెంకాయలు దేవునికి సమర్పించి వైయస్సార్సీపి విద్యార్ధి సంఘ నేతలు మొక్కులు తీర్చుకున్నారు. శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన నారా చంద్రబాబు నాయుడు పాపానికి ప్రక్షాళనకోరుతూ వైయస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఎస్‌వి యూనివర్సిటీ ప్రధాన ద్వారం వద్ద ఉన్న వేంకటేశ్వర స్వామివార్ల ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వి యూనివర్సిటీ వైయస్ఆర్‌సీపీ విద్యార్థివిభాగం అధ్యక్షులు ప్రేమ్‌కుమార్, భారతీయ దళిత విద్యార్థి సేన వ్యవస్థాపకుడు కొండ యుగంధర్, ఏపీ వీహెచ్‌ఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు రూకేష్, కొండ యుగంధర్, రూకేష్, విద్యార్థి నాయకులు ముని, నరేష్, లిఖిత్, మురళి, దినేష్, మునీంద్ర, జితేంద్ర, సాయి పాల్గొన్నారు.

## జాషువా సాహిత్యాన్ని చదివించాలి



**గంగవరం, మేజర్‌న్యూస్:** కవికోకిల గుర్రం జాషువా సాహిత్యాన్ని నేటి యువత చేత చదివించాలని తెలుగుసాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాధం నాయుడు అన్నారు. శనివారం కీలపట్ల ప్రాథమిక పాఠశాలలో గుర్రం జాషువా 129వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ జాషువా రచించిన సత్యహరిశ్చంద్ర, గబ్బిలం, ఫిరదౌసి, శిశువు, గాంధీజీ, నేతాజీ కాంది శీకుడు, తెలుగుతల్లి, క్రీస్తు చరిత్ర లాంటి రచనలను నేటి విద్యార్థులకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజుకంటే కవి గొప్పవాడని చాటిన ధీశాలి, ఛీత్కారాలు పొందిన చోటనే సత్కారాలు అందుకున్న నవయుగ కవిచక్రవర్తి జాషువా అని కొనియాడారు. పద్మభూషణ్ బిరుదుతో కేంద్ర ప్రభుత్వం ఆయనను ఘనంగా సత్కరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిలు దామోదరం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికసిత్ ఆంధ్ర 2047 పోటీలలో ఝాన్సీకి మొదటి బహుమతి

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 విద్యా సంస్కరణలు పోటీలలో వరదయ్యపాలెం మండలం, సంతవేలూరు జెడ్‌పి హైస్కూల్‌కి చెందిన డి.ఝాన్సీ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకొని జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా మొదటి బహుమతి అందుకున్నారు. ఆ పాఠశాలకు చెందిన సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయురాలు




పి.అమృత సహాయకారిగా వ్యవహ రించారు. సంతవేలూరు నుండి వక్తృత్వ పోటీలో కే నిచిత, కారిపాకం నుండి మునిలోహిత ఈ జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సంతవేలూరు ఉపాధ్యాయరాలు లత పాల్గొన్నారు.

## ఆగిన పక్కా గృహాలు వెంటనే పూర్తి చేయాలి



**వాకాడు, మేజర్‌న్యూస్:** 2014 నుండి 2024 సం, వరకు ఆగిన ప్రభుత్వం పక్కా గృహాలు వెంటనే పూర్తి చేసుకుంటే సకాలంలో బిల్లులు పడతాయని ఎంపీడీవో మనోహర్‌గౌడ్ తెలిపారు. శనివారం వాకాడు మండలం కల్లూరు పంచాయతీ పరిధిలోని కొత్తపాలెం గ్రామంలో గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకులు దువ్వూరు జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛత హి సేవా కార్యక్రమం, స్వర్ణాంధ్రప్రదేశ్ 2047, మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాల గురించి ఆయన మాట్లాడారు. టిడిపి సీనియర్ నాయకుడు దువ్వూరు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పేద బడుగు బలహీన వర్గాలు గత ప్రభుత్వంలో పక్క గృహాలు నిర్ణయించుకున్న వారు కూడా చంద్రబాబు నాయుడు బిల్లులు వేస్తామన్నారు. అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఆగిన పక్కాగృహాలు వెంటనే నిర్మించుకోవాలని ప్రతిదారులకు ఆయన సూచించారు. అర్హులైన పేదలకు త్వరలో ఇంటి నివేస్తారాలు కూడా పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు కార్తీక్ విధి శాఖల సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని నాలుగు పంచాయతీలలో సర్పంచులు, వివిధ శాఖల అధికారులు గ్రామ సభ నిర్వహించారు.

## అసత్య ఆరోపణలు సరికావు

చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్: తిరుమల లడ్డు పవిత్రతపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దురుద్దేశ పూరిత ఆరోపణలు చేయడం సరికాదని చిత్తూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ విజయాందరెడ్డి అన్నారు. శనివారం వైసిపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు కట్టమంచిలోని శ్రీదేవి భూదేవి సమేత వరద రాజుల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన మీడియాతో మాట్లాడారు. గత కొన్ని రోజులుగా తిరుమల లడ్డు పవిత్రత కోల్పోయిందని, నాణ్యతలేదని, ల్యాబ్లో టెస్టుల మీద టెస్టులు చేయిస్తూ చంద్రబాబు హిందూ మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. దీనిపై జగన్మోహన్ రెడ్డి తిరుమల పర్యటన చేయాలని సంకల్పిస్తే, ఆలయ ప్రవేశం కోసం డిక్లరేషన్ ఇవ్వాలని అడ్డుపుల్ల వేయడం దారుణమన్నారు. అంతటితో ఆగకుండా తిరుమల పరిసరాల్లోని నాలుగు జిల్లాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులకు నోటీసులు జారీ చేయడం దుర్మార్గమన్నారు. అనంతరం చంద్రబాబునాయుడుకు మంచి బుద్ధిని ప్రసాదించాలని కోరుకుంటూ వరదరాజస్వామి ఆలయం ఎదుట 116 కొబ్బరికాయలను కొట్టారు. ఈ కార్యక్రమంలో చుడా మాజీ చైర్మన్ పురుషోత్తంరెడ్డి, చిత్తూరు నగర డిప్యూటీ మేయర్ ఆర్ చంద్రశేఖర్, మహిళా విభాగం జిల్లా ముఖ్య నాయకురాలు పీవీ గాయత్రీ దేవి, నగర కార్పొరేటర్లు హరిణిరెడ్డి, మధుసూదనరెడ్డి, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి

### తెదేపా సీనియర్ నాయకులు బచ్చల రవీంద్ర రెడ్డి



**ఓజిలి, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబుతోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బచ్చల రవీంద్ర రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది చాలా మంచి ప్రభుత్వం ఎందుకంటే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉన్నప్పటికి సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లలా భావించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారన్నారు. అలాగే స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో ప్రజల అవసరాలను గుర్తించి ప్రణాళికలు రూపొందించుకుని అభివృద్ధికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు తీస్తోందన్నారు. చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా బాధ్యతలు చేపట్టిన తొలి రోజే మెగా డీఎస్సీ, ల్యాండ్ టైటలింగ్ యాక్టు రద్దు, ఫింఛను రూ.4వేలకు పెంపు, నైపుణ్య గణన, అన్న క్యాంటిన్లు పునరుద్ధర ణలపై సంతకాలు చేశారన్నారు. వంద రోజుల్లో మంచి పాలనఅందించిన మంచి కూటమి ప్రభుత్వానికి జనం 'శతమానం భవతి' అంటూ దీవిస్తున్నారనిఈ ప్రభుత్వంలో ప్రజలు హాయిగా జీవిస్తున్నారు అని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంతో పోల్చుకుంటే తమ ప్రభుత్వం ఎన్నో రెట్లు మేలన్నారు. పింఛనదారు లకు వెయ్యి రూపాయలు పెంచడానికి వైసీపీకి నాలుగు సంవత్సరాలు పట్టిందన్నారు. అదే తమ ప్రభుత్వంలో ఒకేసారి రూ.వెయ్యి పెంచ దంతో పాటు ప్రభుత్వం మాట ఇచ్చినప్పటి నుంచి రూ.4వేలు పింఛ ను ఇచ్చిన ఘనత ఎక్కడా లేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం అహర్నిశలు కష్టపడుతూ రాష్ట్ర , సూళ్లూరుపేట నియోజకవర్గం అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. వైసీపీ నిరంకుశపాలనతో ప్రజలు విసిగారని, ఇప్పుడు ప్రశాంత వాతావరణంలో సంతోషంగా ఉన్నారన్నారు.

## ఏఓఎంఎస్ఐ ఈసీ మెంబర్ డాక్టర్ ధరణి చౌదరి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఏఓఎంఎస్ఐ (అసోసియేషన్ ఆఫ్ ఓరల్ అండ్ మ్యాక్సీల్లో ఫేషల్ సర్జన్ ఆఫ్ ఇండియా) ఈసీ మెంబర్‌గా తిరుపతికి చెందిన ప్రముఖ ఓరల్ అండ్ మ్యాక్సీల్లో ఫేషల్ సర్జన్ డాక్టర్ కిలారి ధరణి చౌదరి వరుసగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒంగోల్ లో జరుగుతున్న16 రాష్ట్ర సదస్సులో జరిగిన ఎన్నికల్లో రాష్ట్రం నుంచి విచ్చేసిన ఏవో ఎంఎస్ఐ ఐ సభ్యులు ఆయన ను ఎంపిక చేశారు. అనంతరం విశాఖపట్నంలో జరగబోతున్న 49వ జాతీయ సదస్సుకు నిర్వహణ సభ్యునిగా నియమించారు. ఈ సందర్భంగా ధరణి చౌదరి మాట్లాడుతూ నోటి క్యాన్సర్, రోడ్డు ప్రమాదాలు జరిగి మొహంలో ఏర్పడేటువంటి గాయాలు, దవడ ఎముకలు సంబంధించినటువంటి చికిత్సలపై ప్రజల్లో అవగాహన కల్పించి వారికి అందవలసినటువంటి వైద్యంకు సంబంధించి ప్రజలను ఎప్పటికప్పుడు తన వంతుగా చైతన్య పరుస్తానని తెలియజేశారు. ఈ చికిత్సలన్ని ప్రజలకు ఆరోగ్యశ్రీ ద్వారా అందేందుకు తన వంతుగా కృషి చేస్తానన్నారు. మానవునిలో అతి ముఖ్యమైన అవయవాలు అయిన నోరు, ముఖం, దవడ, చికిత్స నిపుణులకు సంబంధించిన సంఘానికి డాక్టర్ ధరణి చౌదరి ఎన్నిక కావడం పట్ల రాష్ట్రానికి చెందిన పలువురు డాక్టర్లు, తిరుపతిలోని పలువురు వైద్యులు, స్నేహితులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## వెంకటగిరి తహసిల్దార్ కార్యాలయం వద్ద నేడే వామపక్షాలు ధర్నా

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా వెంకటగిరి ఎమ్మార్వో కార్యాలయం వద్ద వెంకటగిరి పోలేవరమ్మ జాతర సందర్భంగా దళితులు చెంచు కుమార్ పై దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తూ సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కే రాధాకృష్ణ. జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు బాలకృష్ణ. శివ జాన్. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చెంగయ్య. భాస్కర్ తదితరులు వెంకటగిరి ఎమ్మార్వో కార్యాలయం వద్ద పోలీసులకు వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

## చెంగాళమ్మ ను దర్శించుకున్న సూళ్లూరుపేట ఆర్. డి. ఓ



**సూళ్లూరుపేట మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో కాళంగి నది ఒడ్డున వెలసి ఉన్న ఆంధ్రా తమిళనాడు రాష్ట్రాల కొంగు బంగారం శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరిని దర్శించుకునేందుకు సూళ్లూరుపేట నియోజికవర్గం రెవెన్యూ అధికారి ఆర్డిఓ ఈ తమాకుల కిరణ్మయు 'శనివారం ఆలయానికి విచ్చేశారు వీరికి ఆలయ మర్యాదలతో వేదపండితులచే స్వాగతం పలికారు అనంతరం శ్రీ చెంగాళ్ళమ్మ పరమేశ్వరికి పూజలు నిర్వహించారు అనంతరం వేదపండి తుల చేతుల మీదుగా పూల మాలలు పట్టు వస్త్రాలను అందజేసి అమ్మణ్ణి ప్రసాదము అందజేశారు ఈ కార్య క్రమంలో సూళ్లూరుపేట రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో

**శాంతిపురం మేజర్‌న్యూస్:** శనివారం మండలం లోని సొన్నేగానిపల్లి, దండికుప్పం, కొలమ డుగు మరియు శివ రామపురం గ్రామ పంచాయితిలో జరుగుతున్న ఉపాధి హామి పనులను ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరుపై ఎంపీడీవో సంతృప్తి వ్యక్తం చేసారు, ప్రస్తుతం మండలం నందు 2059 మంది ఉపాధి హామీ కూలీలు పనిచేస్తు న్నారని, ప్రభుత్వా నిబంధనల మేరకు 3800 ఉపాధి హామీ కూలీలతో పనిచేయించాలని తెలిపారు. శివరామపురం పంచాయతీకి చెందిన గట్టూరు గ్రామం నందు గల వడ్డు చెరువులో జరుగుతున్న కాటిల్ పాండ్ లో పని చేస్తున్న కూలీలతో ఎంపీడీవో మాట్లాడుతూ కాటిల్ పాండ్ నందు పశువులు నీళ్ళు త్రాగుటకు అనుకూలంగా ఒకపక్క ఎటవాలుగా ఉంచాలని పనులలో నాణ్యత ఉండాలని టెక్నికల్ గా పనులను సాంకేతిక సహాయకులతో చేయించాలని టిఎ ను ఆదేశించారు. ఉపాది , హామీ పనులలో యంత్రాలకు, అవనీతికి తావు లేదని నిబందనల ప్రకారం పనులు చేయించాలని సిబ్బందికి తెలియజేసినారు. యంత్రాల్లో పనులు చేసిన వారికి కఠిన చర్యలు తప్పవని తెలిపారు పనుల కల్పనక ఏలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, పనులలో నాణ్యత ఉండాలని, నీటి సంరక్షణ పనులు, మొక్కలు పెంపకం తదితర ప్రాదాన్యత పనులను గుర్తించి కూలీలకు పనులు కల్పించాలని సిబ్బందికి తెలియజేశారు.



## మన ఇల్లు మన గౌరవం

**శాంతిపురం మేజర్ న్యూస్:** మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని లే అవుట్ లలో మండల ప్రత్యేక అధికారుల వారి అధ్యక్షతన లబ్దిదారుల అవగాహన సదస్సు నిర్వహించబడినది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్ శాంతిపురం మండలం వారు దండికుప్పం, కొలమడుగు, 30 సొన్నేగానిపల్లి లే అవుట్ లను సందర్శించి లబ్ధిదారులకు ఎన్.టి.ఆర్ గృహాల నిర్మాణంపై అవగాహన కల్పించారు. సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుమార్ మాట్లాడుతూ మండలమునకు 1618 గృహాలు మంజూరైతే వాటిలో 1022 గృహాలు పూర్తి కాబడినవి. ఇంకా 596 గృహాలు వివిధ దశలలో అసంపూర్తిగా ఉన్న వాటిని 15.10.2024 వ తేది లోపల పూర్తి చేసుకోవాలని తెలియజేసారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు అన్ని కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని, మెటీరియల్ సమకూర్చుకొని వెంటనే పని ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్ పెక్టర్, వెంకటేష్, పంచాయతి కార్యదర్శి, నరేష్, సర్పంచ్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## కలియుగ వైకుంఠవాస కూటమి పార్టీలకు మంచి బుద్ధి ప్రసాదించు

**- మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తొండమాన్ పురం శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళ హస్తి దేవస్థానం మాజీ పాలక మండలి చైర్మన్ శ్రీనివాసులు ఆధ్వ ర్యంలో కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదాలపై వస్తున్న అప విత్ర భావాలు తొలగిపోయే విధంగా ఆ దేవదేవుడు కరుణించాలంటూ ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బియ్య పు మధుసూదన్ రెడ్డి. శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ తెలుగుదేశం బిజెపి నాయకులు ప్రతినిత్యం అబద్ధాలు మాట్లాడుతూ ఆ దేవదేవుడు కలియుగ వెంకటేశ్వర స్వామిని నడివీధిలోకి లాగుతున్నారని వారికి ఆ దేవదేవుడు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. వారి వారి రాజ కీయ స్వలాభాలు కోసం దేవుళ్ళ వారి ప్రసాదాలు సైతం రాజకీ యాలు చేస్తూ ఆలయ పవిత్రతలను భ్రష్టు పట్టిస్తున్నారని. ఇకనైనా శ్రీవారి ప్రసాదాలు పై రాజకీయాలు చేయడం మానుకొని తిరుమల పవిత్రతను పరిరక్షించుకునే విధంగా ప్రస్తుత అధికారి పార్టీ నాయకులకు ఆలోచనలు రావాలని. ఆ దేవదేవుని కోరుకున్నామని. దానిని ప్రస్తుత ముఖ్యమంత్రి నారచంద్రబాబునాయుడు అదేవిధంగా బిజెపి నాయకులు జనసేన నాయకులు పాటించాలని కోరారు. రాష్ట్రంలో దేవుని సైతం రాజకీయాలు చేస్తూ ఆలయ పవిత్రతలను భంగం చేస్తున్నారని వీటిని కాపాడవలసిందిగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారని, కలియుగ దైవం అయినటువంటి వెంకటేశ్వర స్వామి ప్రసాదాలుపై జరుగుతున్న దుష్ప్రచారలపై ప్రధాని నరేంద్ర మోడీ సరైన విచారణ జరిపించి,లడ్డు ప్రసాదంపై జరుగుతున్న దుష్ప్రచారనీ సుమోటోగా ప్రధాని స్వీకరించి, కలియుగ దైవం అయినటువంటి వెంకటేశ్వర స్వామి ప్రతిష్టను కాపాడవలసిందిగా వారు ప్రధాని నరేంద్ర మోడీని కోరారు. స్వామివారి ప్రతిష్టలు కాపాడాలని సదుద్దేశంతోనే తాము సుప్రీంకోర్టు న్యాయస్థానంలో విచారణ కోరామని తెలియజేశారు.



## కుప్పంలో వైసీపీ నేతలు పూజలు



**కుప్పం, మేజర్‌న్యూస్:** తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా వక్రీకరించి టీడీపి వారు అసత్య ప్రచారం చేస్తున్నారని చిత్తూరు జిల్లా వైసీపీ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చీలేపల్లీ రవి,మున్సిపాల్టీ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ లు మోహన్ రామ్, నాగరాజు, మునిరాజు, రాజ్ కుమార్ నాయకులు కుమార్ ,సునీల్ శెట్టి, సారథి, పృథ్విలు పేర్కొన్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిదిలోని కుప్పం - వేపనపల్లి రోడ్డులో వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో తిరుమల పవిత్రతను స్వామివారి లడ్డూ ప్రసాదం విశిష్టతను,అసత్య ప్రచారంతో అపవిత్రం చేశారని వైసీపీ నేతలు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ తిరుమల స్వామివారి లడ్డూ ప్రసాదం విశిష్టతను,అసత్య ప్రచారంతో అపవిత్రం చేశారని ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వైసీపీ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చీలేపల్లీ రవి, మున్సిపాల్టీ వైస్ చైర్మన్ హాఫీజ్ కౌన్సిలర్ లు మోహన్ రామ్, నాగరాజు, మునిరాజు, రాజ్ కుమార్ నాయకులు కుమార్ ,సునీల్ శెట్టి, సారథి, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**గూడూరు రూరల్ మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఆదేశాల మేరకు. 2024- 25 తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగంగాశాసన సభ్యులుపాశిం సునీల్ కుమార్ సూచనల మేరకు. %మీఖా% గారి క్యాంప్ కార్యాలయం లో సభ్యత్వం నమోదు కార్యక్రమంపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. సభ్యత్వం నమోదు వలన కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి అందరికి సభ్యత్వం నమోదు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్లు రాజు, ఊచ్చురు వెంకటేశ్వర్లు రెడ్డి, సర్వోత్తమ రెడ్డి, బిల్లు చెంచురామయ్య,గుండాల లీలావతి,మట్టం శ్రావణి రెడ్డి, గుండాల భారతి, గుండాల శ్రీదేవి, నెలటూరు సుప్రజ, యూనిట్ ఇంచార్జ్ లు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ఆద్వర్యంలో మన ఇల్లు-మన గౌరవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం ప్రభుత్వ (2014-19)హయాంలో పక్కా గృహాలు నిర్మించుకుని బిల్లులు రాని లబ్దదారులకు బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం హౌసింగ్ అధికారులు ఆధ్వర్యంలో గాంధీనగర్ నందు హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం మంజూరు గృహాలకు బిల్లులు చెల్లించడంలో వైకాప ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. అప్పటి లబ్ధిదారులతోపాటు వైకాప ప్రభుత్వం లబ్దిదారులకు నిలిచిన బిల్లులు వివరాలు ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మట్టం శ్రావణి, ఎండి అబ్దుల్ రహీమ్, ఇశ్రాయేలు కుమార్, శివ కుమార్, నరసింహులు, ఏసుపాక పెంచలయ్య, అలీ హుస్సేన్, బట్టేపాటి వెంకటకృష్ణయ్య, శ్రీపాదం ఉదయ్, రావూరు సురేంద్ర, చంద్ర మౌళి గుండాల శ్రీదేవి, హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

